జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php

చదవండి... చదివించండి... చందాదారులుగా చేరండి...
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
న్యూస్ ఈజ్ రైట్
6-2-29/3/12, 3వ అంతస్థు,
దౌలత్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్ - 004
వివరాలకు సంప్రదించండి : 8886022523

సంపుటి 12 సంచిక 250 విశాఖపట్నం గురువారం 27 మే 2021 8 పేజీలు వెల : 5.00

# వైద్యులు, వైద్య సిబ్బందికి జగన్ ధన్యవాదాలు




అమరావతి,మే 26, ప్రజాపాలన ప్రతినిధి: 'వైద్యులు, వైద్య సిబ్బంది అందిస్తున్న సేవలు అసమానం.. ఒక తల్లి మాదిరి సేవలు చేస్తున్న మీకు ధన్యవాదాలు' అని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. ప్రాణాంతకం అని తెలిసినా రోగులకు సేవలు అందిస్తున్నారని వైద్యులు, వైద్య సిబ్బంది సేవలను కొనియాడారు. ఎలాంటి సహాయం, సహకారం కావాలన్నా అందించేందుకు సిద్ధమని ప్రకటించారు. వైద్యులు, వైద్య సిబ్బందితో పాటు అన్ని జిల్లాల కలెక్టర్లతో బుధవారం సీఎం జగన్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన వైద్యులు, వైద్య సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం కలెక్టర్లతో జరిగిన సమావేశంలో వైఎస్సార్ జలకళ, ఇళ్ల పట్టాల పంపిణీ, గృహ నిర్మాణాల ప్రగతిని సీఎం జగన్ తెలుసుకున్నారు. సమావేశంలో సీఎం వైఎస్ జగన్ ఈ విధంగా మాట్లాడారు. 'కోవిడ్‌పై పోరాటంలో నిమగ్నమైన సిబ్బందికి అభినందనలు. మన రాష్ట్రానికి మహా నగరాలు లేవు, అంత పెద్ద మౌలిక సదుపాయాల్లేవు కానీ.. గట్టి కృషి ద్వారా కోవిడ్‌పై పోరాటం చేస్తున్నారు. వైద్యులు, నర్సులు, వలంటీర్లు, ఆశా కార్యకర్తలు, పారిశుద్ధ సిబ్బందితో పాటు.. ప్రతి ఒక్కరూ అద్భుతంగా పనిచేస్తున్నారు. కొద్ది రోజులుగా జిల్లాల్లో కేసులు తగ్గుతున్నాయి. ఇది సానుకూల పరిస్థితి. తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల కలెక్టర్లు ఎక్కువగా సారించాలి. కేసులు ఎక్కువగా నమోదవుతున్న ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించాలి. కరోనా సోకినవారిలో 70 శాతానికి పైగా ఆరోగ్యశ్రీ కింద చికిత్స అందిస్తున్నాం. 50 శాతం బెడ్లు కచ్చితంగా ఆరోగ్యశ్రీ పేషెంట్లు ఇవ్వాలి. ప్రైవేట్ ఆస్పత్రుల్లో నిబంధనలు కచ్చితంగా అమలు కావాలి. ఆరోగ్యమిత్రలు, సీసీ కెమెరాలు సమర్థవంతంగా పనిచేయాలి' అని వైద్యులు, వైద్య సిబ్బందికి సీఎం వైఎస్ జగన్ దిశానిర్దేశం చేశారు. 'అధిక ఛార్జీలు వసూలు చేస్తున్న ఆస్పత్రులపై 24 గంటల్లో చర్యలు తీసుకోవాలి. ఇది మహమ్మారి సమయం, ప్రతి పేదవాడికి సేవలు చేయాల్సిన సమయం. 104 కాల్‌సెంటర్ వన్ స్టాప్ సొల్యూషన్‌గా పెట్టాం. మన బంధువులే మనకు ఫోన్ చేస్తే ఎలా స్పందిస్తామో.. 104కు ఎవరైనా ఫోన్ చేస్తే అలాగే స్పందించాలి. జర్మన్ హేంగర్లపై కలెక్టర్లు, జేసీలు దృష్టి పెట్టాలి. ఆక్సిజన్ ఎయిర్ కండిషన్ పెట్టాలి, శానిటేషన్ బాగుండాలి. రోగులకు మంచి ఆహారం అందించాలి. ఆక్సిజన్ సరఫరా 330 టన్నుల నుంచి 600 టన్నుల సామర్థ్యానికి పెంచాం. కనీసం రెండ్రోజులకు సరిపడా నిల్వలను అందుబాటులో ఉంచాం. ఆక్సిజన్ వినియోగంపై ఎప్పటికప్పుడు ఆడిటింగ్ జరగాలి. ప్రతి ఆస్పత్రిలో ఆక్సిజన్ నిల్వలు సక్రమంగా ఉండేలా చూసుకోవాలి. రెమ్‌డెసివిర్ ఇంజక్షన్లు బ్లాక్‌మార్కెట్‌కు తరలిస్తే కఠిన చర్యలు తీసుకోవాలి. ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్పత్రులకు రెమ్‌డెసివిర్ ఇంజక్షన్లు ఇస్తున్నాం' అని సీఎం వైఎస్ జగన్ వివరించారు. అనంతరం వైఎస్సార్ అర్బన్, రూరల్ హెల్త్ క్లినిక్స్, గ్రామ సచివాలయాలు, ఆర్‌బీకేలు, అంగన్‌వాడీ కేంద్రాల నిర్మాణాలపై సీఎం వైఎస్ జగన్ సమీక్షించారు. అనంతరం ఖరీఫ్ సన్నద్ధత, ఎరువులు, విత్తనాల అందుబాటుపై అధికారులతో సీఎం జగన్ చర్చించారు. ఖరీఫ్‌లో వ్యవసాయ రుణాలపై సమీక్షించారు. వీటితో రాష్ట్రంలో కోవిడ్ నివారణ చర్యలపై అధికారులకు సీఎం జగన్ దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో మంత్రులు ఆళ్లనాని, బొత్స సత్యనారాయణ, పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆదిత్యనాథ్ దాస్, డీజీపీ గౌతమ్ సవాంగ్, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

**జులై 8న వైఎస్ఆర్ పుట్టిన రోజు సందర్భంగా ఆర్బీకేలు ప్రారంభం**

జులై 8న వైఎస్ఆర్

(మిగతా 2లో..)

## ఏపీలోకి రావాలంటే తప్పనిసరిగా ఈ-పాస్ ఉండాలి

### సీపీ శ్రీనివాసులు



విజయవాడ,మే 26, ప్రజాపాలన ప్రతినిధి: కోవిడ్ సమస్యలన్నీ ఒక్కొక్కటి పరిష్కరిస్తున్నామని సీపీ శ్రీనివాసులు తెలిపారు. ఆయన బుధవారం మీడియాతో మాట్లాడుతూ, ఏపీలోకి రావాలంటే తప్పనిసరిగా ఈ-పాస్ ఉండాలని సీపీ స్పష్టం చేశారు. వచ్చే అంబులెన్స్‌లను పరిశీలించి అనుమతి ఇస్తున్నామన్నారు. మద్యం అక్రమ తరలింపులపై కఠిన చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. "కోవిడ్ సెకండ్ వేవ్‌లో దేశవ్యాప్తంగా ఆక్సిజన్ సమస్యలు ఉన్నాయి. జీజీహెచ్‌లో అక్సిజన్ అయిపోయే ప్రమాదాన్ని అందరి సహకారంతో అరికట్టాం. పోలీసు శాఖలో 97 శాతం వ్యాక్సినేషన్ ప్రక్రియ పూర్తైంది. బ్లాక్‌మార్కెట్‌లో ఇంజక్షన్లు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటున్నాం. బ్లాక్‌మార్కెట్‌లో ఇంజక్షన్లను అమ్మే 12 గ్యాంగ్‌లను పట్టుకున్నాం. విజయవాడ పరిధిలో నిబంధనలు ఉల్లంఘించిన వాహనదారుపై కేసులు నమోదు చేశాం. కరోనా కట్టడికి పెద్ద ఎత్తున ర్యాలీలు, అవగాహన కల్పించామని" సీపీ శ్రీనివాసులు పేర్కొన్నారు.

## చంద్రబాబు క్షుద్ర రాజకీయాలు: పేర్ని నాని



అమరావతి,మే 26, ప్రజాపాలన ప్రతినిధి: సీఎం జగన్ సంక్షేమ పాలన చూసి చంద్రబాబు, లోకేష్ ఓర్చుకోలేక పోతున్నారని మంత్రి పేర్ని నాని అన్నారు. బుధవారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ, ఈ నెల 30తో సీఎం జగన్ పాలనకు రెండేళ్లు పూర్తవుతాయని ఆయన పేర్కొన్నారు. చంద్రబాబు చేయలేని కార్యక్రమాలు రెండేళ్ల పాలనలో సీఎం జగన్ ఎన్నో చేశారన్నారు. ఇచ్చిన హామీలన్నీ చంద్రబాబు అధికారం చేపట్టాక మర్చిపోయారన్నారు. "సీఎం వైఎస్ జగన్ పట్ల ఆదరాభిమానాలు పెరుగుతున్నాయి. మేనిఫెస్టోలోని 94.5 శాతం వాగ్దానాలను రెండేళ్లలో సీఎం జగన్ పూర్తి చేశారు. వైఎస్ జగన్ సంక్షేమ పాలనపై ప్రజల్లో చర్చ జరుగుతోంది. వైఎస్ జగన్ పట్ల ఆదరాభిమానాలు పెరుగుతున్నాయి. ఉన్నత చదువుల ద్వారానే పేదరికం పోతుంది. అందుకే విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చామని" పేర్ని నాని పేర్కొన్నారు. కరోనా కష్టకాలంలో ప్రభుత్వం ప్రతి ఒక్కరికీ అండగా ఉందన్నారు. కోవిడ్‌తో ప్రజలు అల్లాడుతుంటే చంద్రబాబు క్షుద్రరాజకీయాలు చేస్తున్నారని పేర్నినాని మండిపడ్డారు.



## కేజీహెచ్‌లో జూనియర్ డాక్టర్లపై దాడి

విశాఖ,మే 26, ప్రజాపాలన ప్రతినిధి: కేజీహెచ్‌లో జూనియర్ డాక్టర్లపై దాడి జరిగింది. పోస్టుమార్టం విషయంలో జరిగిన గొడవలో డాక్టర్లపై మృతుడి బంధువులు బ్లేడ్లుతో జూడాలపై దాడి చేశారు. ఈ ఘటనపై నిరసన తెలుపుతూ డాక్టర్లు ఆందోళనకు దిగారు. దాడి చేసిన వారిలో ఇద్దరిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అయితే మిగిలినవారిని కూడా అదుపులోకి తీసుకోవాలని వైద్యులు డిమాండ్ చేస్తున్నారు.

## సున్నపురాళ్ల కృషి నా ఆకాంక్షలకు ప్రతిబింబం: ఉపరాష్ట్రపతి



న్యూఢిల్లీ,మే 26, ప్రజాపాలన ప్రతినిధి: తెలుగు భాషా పరిరక్షణకు విశేషంగా కృషి చేస్తున్న సున్నపురాళ్ల శ్రీనివాసులుపై ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు అభినందనల వర్షం కురిపించారు. ఈ మేరకు ఉపరాష్ట్రపతి కార్యాలయం లేఖను విడుదల చేసింది. ఏపీలోని అనంతపురం జిల్లా కదిరికి చెందిన తెలుగు భాషా ఉపాధ్యాయులు శ్రీనివాసులు కుటుంబ సభ్యుల తెలుగు భాషాభిమానానికి ఆయన ఫిదా అయ్యారు. తెలుగు సాహితీ దిగ్గజాలను భవిష్యత్ తరాలకు పరిచయం చేయాలనే సంకల్పంతో 'తెలుగు సాహితీ మూర్తుల ముఖ చిత్రాలు – రేపటితరం కోసం' పేరిట వారు చేసిన కృషి అభినందనీయమని ఉపరాష్ట్రపతి తన లేఖలో పేర్కొన్నారు. సాహితీవేత్తల చిత్రాలను సేకరించి, అందరికీ అందుబాటులోకి తీసుకురావడం గొప్ప విషయమన్నారు. వారి చిత్రాలను సేకరించి, సాహితీవేత్తల జీవిత కాలాలను, విశేషాలను, రచనలను పొందుపరిచి, విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నారన్నారు. 'తెలుగు సాహితీ కాలచక్రం' పేరిట ఆయా మాసాల్లో పుట్టిన తెలుగు సాహితీ వేత్తల చిత్రాలతో క్యాలెండర్‌ను తయారు చేసిన విధానానికి వారు చూపిన చొరవ తన ఆకాంక్షను ప్రతిబింబించే విధంగా ఉందన్నారు. ఈ బృహద్ కార్యక్రమంలో పాలుపంచుకున్న సున్నపురాళ్ల శ్రీనివాసులు సతీమణి వజ్రాల యశోద, తనయుడు సున్నపురాళ్ల షణ్ముఖతో పాటు వారికి సహకరించిన ప్రతి ఒక్కరికీ అభినందనలు అని లేఖలో ఉపరాష్ట్రపతి తెలిపారు.

## పాక్ దాడి చేస్తే.. యుద్ధ ట్యాంకులు రాష్ట్రాలనే కొనుక్కోమంటారా?: కేజ్రీవాల్



న్యూఢిల్లీ,మే 26, ప్రజాపాలన ప్రతినిధి: ఢిల్లీతో సహా పలు రాష్ట్రాల్లో ఏర్పడిన వ్యాక్సినేషన్ కొరతపై ముఖ్యమంత్రి కేజ్రీవాల్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. కేంద్రం వ్యాక్సిన్లను ఎందుకు కొనడం లేదని ఆయన ప్రశ్నించారు. వ్యాక్సిన్ల విషయంలో రాష్ట్రాలకు స్వేచ్ఛనివ్వడం లేదని మండిపడ్డారు. "కేంద్రం వ్యాక్సిన్లను కొనడం లేదు. అలాగని రాష్ట్రాలకు స్వేచ్ఛనూ ఇవ్వడం లేదు. ప్రస్తుతం మనం కోవిడ్‌కు వ్యతిరేకంగా పోరాడుతున్నాం. ఒకవేళ పాకిస్తాన్ భారత్‌పై దాడులు చేస్తే, రక్షించుకునే బాధ్యతను కూడా రాష్ట్రాలకే వదిలేస్తారా?.. సొంతంగా యుద్ధ ట్యాంకులు కొనుక్కోమని అంటారా?" అంటూ కేజ్రీవాల్ ధ్వజమెత్తారు. ఇతర దేశాల లాగా కాకుండా భారత్‌లో ఆరు నెలల ఆలస్యంతో వ్యాక్సినేషన్ ప్రక్రియ ప్రారంభమైందని విమర్శించారు. మొదటి వ్యాక్సిన్ భారతీయులే భారత్‌లో తయారు చేశారని, అప్పటి నుంచి టీకా నిల్వలు పెంచితే, సెకండ్ వేవ్‌ను సమర్థమంతంగా ఎదుర్కొని ఉండేవారని కేజ్రీవాల్ అభిప్రాయపడ్డారు.

"మీరు గౌరవప్రదమైన జీవితాన్ని గడపాలని విశ్వసిస్తే,
మీరు స్వయం సహాయాన్ని నమ్ముతారు, ఇది ఉత్తమ సహాయం"
—డా. బి.ఆర్ అంబేడ్కర్
BUSSINESS v/s SOCIAL ENGINEERING
20 సంవత్సరాల స్నేహ గ్రూప్ ప్రయాణం
వ్యాపారమా...? లేక సోషల్ ఇంజనీరింగా...?
మీరే చెప్పండి
BUSSINESS
వ్యాపారం ద్వారా వచ్చే లాభాన్ని పార్ట్నర్స్ గాని డైరెక్టర్ గాని పంచుకోవడాటాన్ని వ్యాపారం (Bussiness) అంటారు
SOCIAL ENGINEERING
సంస్థ నిర్వహించే కార్యకలాపాల ద్వార వచ్చే లాభం మొత్తాన్ని సొసైటీ మార్పు కోసం,పేదల అభివృద్ధి కొరకు,విద్య కొరకు,ఆరోగ్యం కొరకు వాడటాన్ని సోషల్ ఇంజనీరింగ్ అంటారు.
స్నేహ చిట్స్ లో కంపెనీకి వచ్చే లాభాల్ని చారిటీకి వాడుతూ మెంబర్స్‌కు వచ్చే లాభాలను మెంబర్స్‌కు ఇవ్వటం జరుగుతోంది
అంబేడ్కర్ టీవీ నిర్మాణం కొరకు స్నేహ మ్యాక్స్ లో డిపాజిట్ చేసిన వారందరికీ వారికి ఇవ్వాల్సిన ఇంట్రెస్ట్ (Interest)ని ఇచ్చి ఆ డిపాజిట్ ని మెంబర్స్‌కి అప్పులు ఇచ్చి,రికవర్ చేసిన తర్వాత వచ్చే లాభాల మొత్తాన్ని అంబేద్కర్ టీవీ ఛానల్‌ను నడపటానికి వినియోగిస్తున్నాం
అంబేడ్కర్ టీవీ ఛానల్
సామాజిక దృక్పథంతో బహుజన సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి, తద్వారా పరిష్కారమార్గంలోకి తీసుకెళ్లడానికి ప్రయత్నం చేస్తుంది
మహిళలు సాధించిన పురోగతి స్థాయి ద్వారా నేను సమాజ పురోగతిని కొలుస్తాను.
—డా. బి.ఆర్ అంబేడ్కర్
జై పూలే జై భీమ్ జై బహుజన జై భారత్

# ప్రకాశం జిల్లాలో కరోనా కేసులు తగ్గుముఖం

## రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి వెల్లడి

ఒంగోలు, మే 26(ప్రజాపాలన ప్రతినిధి ): ప్రభుత్వం తీసుకున్న చర్యల కారణంగా ప్రకాశం జిల్లాలో కరోనా కేసులు తగ్గుముఖం పట్టాయని రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చెప్పారు. బుధవారం తాడేపల్లిలోని ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయం నుంచి నిర్వహించిన వీడియో కాంఫరెన్సు లో అయన అన్ని జిల్లాల కలెక్టర్ లతో కరోనా వ్యాప్తి, తీసుకుంటున్న చర్యలపై సీఎం జగన్ మాట్లాడారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ కోవిడ్ ప్రబల కుండా కర్ఫ్యూ, ఆంక్షలు, ఎక్కడికక్కడ తీసుకుంటున్న నియంత్రణా చర్యలు మంచి ఫలితాలు ఇచ్చాయన్నారు. ముఖ్యమంత్రి మాట్లాడుతూ డాక్టర్లపై ఒత్తిడి తీసుకురావద్దన్నారు. వారు స్వేచ్ఛగా వైద్యం అందించే అవకాశం కల్పించాలన్నారు. అలా కాకుండా వారి విధులను ఆటంక పరిస్తే ఇబ్బందులు కల్పించినవారౌతారని హితవు చెప్పారు. కోవిడ్ వస్తే ప్రాణం తీస్తుందనే భయం ఉన్నప్పటికీ బిడ్డల కోసం తల్లి ఆరాట పడినట్లు, కోవిడ్ బాధితులకు వైద్యం అందిస్తున్న వైద్యులు, సిబ్బంది సేవలను ముఖ్యమంత్రి కొనియాడారు. వారు చేస్తున్న సేవలకు ఏమిచేసినా వారి ఋణం తీర్చుకోలేమన్నారు. వారి సేవలకు ఆయన ప్రత్యేకంగా సెల్యూట్ చేశారు. ప్రజలు కూడా వైద్యులు, సిబ్బంది సేవలను గుర్తించి వారికి సెల్యూట్ చేయాలన్నారు. కర్ఫ్యూ,144వ సెక్షన్ లను కఠినంగా అమలుచేసే బాధ్యత జిల్లా కలెక్టర్లు, ఎస్పిలదే బాధ్యత అన్నారు. టీకా వేయడంలో ఎలాంటి తారతమ్యాలు చూపరాదని, సిఫార్సులకు తలవంచకుండా సేవలు అందించాలన్నారు. రెమిడీసీవర్ ఇంజక్షన్ విషయంలో కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు తప్పవని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి హెచ్చరించారు. కోవిడ్ సోకినవారికి ప్రైవేట్ కార్పొరేట్ వైద్యశాలల్లో 50శాతం పడకలు కేటాయించాలన్నారు. వారికి మెరుగైన వైద్యం అందించాలన్నారు. ఆక్సిజెన్ విషయంలో ఆడిట్ జరగాలని ముఖ్యమంత్రి చెప్పారు. సమావేశంలో జిల్లా కలెక్టర్ పోలా భాస్కర్, జేసీలు జె. వెంకటమురళి, టీఎస్ చేతన్, కె. కృష్ణవేణి, కందుకూరు సబ్ కలెక్టర్ భార్గవ తేజ, డిఆర్వో సరళా వందనం పాల్గొన్నారు.

## వైద్యులు, వైద్య సిబ్బందికి జగన్ ధన్యవాదాలు

(మొదటిపేజీ తరువాయి)

పుట్టిన రోజు సందర్భంగా ఆర్బీకేలు ప్రారంభిస్తామని సీఎం వెల్లడించారు. కొత్తగా నిర్మాణం చేపట్టనున్న మెడికల్ కాలేజీలకు 30న శంకుస్థాపన చేస్తామన్నారు. వచ్చే ఉగాది నాటికి పట్టణాలు, నగరాల్లో మధ్యతరగతి ప్రజలకు అందుబాటు ధరలకే ప్లాట్లు అందిస్తామన్నారు. దాదాపు 17 వేల ఎకరాలు అవసరం అవుతుందని అంచనా వేస్తున్నామన్నారు. రకరకాల కేటగిరిల్లో ప్రభుత్వ, ప్రైవేట్ భూముల సేకరణ జరుగుతుందన్నారు. దాదాపు 3 లక్షల మందికి ప్లాట్లు అందిస్తామన్నారు. వివాదాల్లేని ప్లాట్లు రిజిస్ట్రేషన్, లాభాపేక్ష లేకుండా అర్హులకు ప్లాట్లు పంపిణీ చేస్తామన్నారు. లే అవుట్‌ను కూడా అభివృద్ధి చేస్తామని సీఎం వైఎస్ జగన్ పేర్కొన్నారు.

**జూన్‌లో అమలు కానున్న పథకాలు..**

జూన్‌లో అమలు కానున్న పథకాలను సీఎం వైఎస్ జగన్ ప్రకటించారు. జూన్ 8న జగనన్న తోడు పథకం, జూన్ 15న వైఎస్ఆర్ వాహన మిత్ర పథకం, జూన్ 22న వైఎస్ఆర్ చేయూత పథకం అమలు చేస్తామని సీఎం తెలిపారు. గ్రామ సచివాలయాల్లో జాబితాలను డిస్‌ప్లే చేసి.. సోషల్ ఆడిట్ తర్వాత మార్పులు, చేర్పులు చేయాలన్నారు. జూన్ 31న ప.గో జిల్లాలో అమూల్–ఏపీ పాల ప్రాజెక్ట్ ప్రారంభిస్తామని జగన్ తెలిపారు.

# గ్రూపు రాజకీయాలు.. ఆధిపత్య పోరు

విజయవాడ, మే 26,:ఏపీలో అధికార వైసీపీలోని చాలా నియోజకవర్గాల్లో గ్రూపు రాజకీయాలు రాజ్యమేలుతున్నాయి. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్యేల మధ్య ఆధిపత్య పోరు మామూలుగా లేదు. గత టీడీపీ ప్రభుత్వంలో ఈ గ్రూపు రాజకీయాలే పార్టీకి దెబ్బేశాయి. ఇప్పుడు వైసీపీలోనూ అదే తంతు నడుస్తోంది. విచిత్రం ఏంటంటే నాడు టీడీపీ కేడర్ కొన్ని నియోజకవర్గాల్లో ఎంపీ వర్సెస్ ఎమ్మెల్యేల మధ్య ఆధిపత్య పోరుతో ఎలా నలిగిందో ? పార్టీకి ఎలా దెబ్బ పడిందో ? ఇప్పుడు వైసీపీలోనూ అదే నియోజకవర్గాల్లో మళ్లీ అధికార పార్టీ ఎంపీ, ఎమ్మెల్యే మధ్య పోరుతో కేడర్ నలుగుతోంది. పశ్చిమగోదావరి జిల్లా చింతలపూడి ఎస్సీ రిజర్వ్‌డ్ నియోజకవర్గంలో ఏలూరు ఎంపీ కోటగిరి శ్రీధర్ వర్సెస్ చింతలపూడి ఎమ్మెల్యే ఎలీజా మధ్య గ్రూపు పాలిటిక్స్ హీటెక్కాయి. టీడీపీ ప్రభుత్వంలో చింతలపూడి ఎమ్మెల్యే, మంత్రిగా ఉన్న పీతల సుజాత వర్సెస్ నాటి ఏలూరు ఎంపీ మాగంటి బాబు వర్గాల మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమనేది. రెండు వర్గాలు ఏ మాత్రం తగ్గలేదు.. కరవమంటే కప్పకుకోపం.. విడవమంటే పాముకు కోపం చందంగా రెండు వర్గాలు వ్యవహరించాయి. చివరకు ఈ గ్రూపు పోరులోనే మంత్రి పీతల సుజాత మంత్రి పదవి సైతం కోల్పోయారు. అయినా కూడా గత ఎన్నికలకు ముందు వరకు రెండు వర్గాల పంతం అలాగే నడిచింది. చివరకు సుజాత నాలుగన్నరేళ్ల పాటు చింతలపూడి ఏఎంసీ చైర్మన్ పదవిని కూడా భర్తీ చేయలేదు. చివరకు ఎన్నికల వేళ సుజాతకు టిక్కెట్ కూడా రాలేదు. మాగంటి సీటు దక్కించుకున్నా ఘోరంగా ఓడిపోయారు.కట్ చేస్తే ఇప్పుడు ఏపీలో ప్రభుత్వం మారింది.. చింతలపూడిలో వైసీపీ ఎమ్మెల్యే, ఏలూరులో వైసీపీ ఎంపీయే ఉన్నారు. నాడు టీడీపీ ప్రభుత్వంలో ఎంపీ, ఎమ్మెల్యే వర్గాల మధ్య వార్‌లో పార్టీ కేడర్ ఎలా నలిగిపోయిందో ఇప్పుడు వైసీపీ కేడర్ కూడా అలాగే నలుగుతోంది. గత ఎన్నికల్లో గెలిచాక తొలి యేడాది బాగానే ఉన్న ఎమ్మెల్యే ఎలీజా, ఎంపీ శ్రీధర్ మధ్య ఇప్పుడు తీవ్రమైన ప్రచ్ఛన్న యుద్ధం నడుస్తోంది. చివరకు స్థానిక సంస్థల ఎన్నికల్లో సైతం పలు కీలక పంచాయతీల్లో వైసీపీలోనే రెండు వర్గాల ఫ్యానెల్స్ పోటీ చేశాయి. ఈ పోరులో ఎలీజా వర్గం ఎక్కడ పోటీ చేసినా చిత్తుగా ఓడిపోయింది. చింతలపూడి నియోజకవర్గానికి గుండెకాయ లాంటి జంగారెడ్డిగూడెం మున్సిపల్ చైర్మన్ పదవి యేడాది క్రితమే ఎంపీ వర్గానికి చెందిన వ్యక్తికి ఇవ్వాలని అనుకున్నారు. ఈ వర్గ పోరు తర్వాత ఎమ్మెల్యే తన వర్గానికి చెందిన నేతకు చైర్మన్ పదవి కట్టబెట్టుకోవాలని చూశారు. చివరకు రెండు వర్గాలు పంచాయితీ సీఎం వద్దకు చేరడంతో సీఎం మధ్యేమార్గం బీసీలకు ఈ పదవి ఇచ్చేశారు. ఇప్పుడు ఎంపీపీల విషయంలోనూ వీరి మధ్య పంచాయితీ తెగేలా లేదు. వాస్తవంగా చూస్తే ఎంపీ శ్రీధర్‌కు చింతలపూడి సొంత నియోజకవర్గం కావడం? ఆయన తండ్రి కోటగిరి విద్యాధరరావు ఇక్కడ రెండున్నర దశాబ్దాలుగా ఏకచక్రాధిపత్యంగా రాజకీయాలు చేయడంతో ప్రతి గ్రామంలోనూ కోటగిరి వర్గం బలంగా ఉంది.అయితే కోటగిరి వర్గానికి ధీటుగా తాను కూడా పట్టు పెంచుకోవాలని ప్రయత్నిస్తోన్న ఎమ్మెల్యే కొన్ని వర్గాలను ఎంకరేజ్ చేస్తూ వస్తున్నారు. ఎంపీ వర్గం ఎక్కువగా ఉండడంతో అక్కడ ప్రయార్టీ లేదనుకున్న వారంతా ఇప్పుడు ఎమ్మెల్యే వర్గంలో చేరిపోతున్నారు. ఇంకా చెప్పాలంటే ఎంపీకి బలమైన వ్యతిరేక వర్గంగా ఉన్న టీడీపీ నేతలను ఎమ్మెల్యే స్వయంగా పార్టీలో చేర్చుకుంటున్నారు. పైగా ఎంపీ సొంత మండలంలోనూ ఎమ్మెల్యే ఈ తరహా ప్రయత్నాలు చేస్తున్నారు. త్వరలో జరిగే ప్రాథమిక సహకార సంఘాల ఎన్నికల్లోనూ ఎమ్మెల్యే తన సొంత ఫ్యానెల్స్‌ను పోటీలోకి దింపుతారన్న ప్రచారం జరుగుతోంది. ఎంపీ శ్రీధర్ మాత్రం.. తన సొంత మండలంలో తన కేడర్‌ను స్ట్రాంగ్ చేస్తే పార్టీకి.. అటు ఎమ్మెల్యేగా కూడా ప్లస్సే కదా ? అని భావిస్తున్నారు. ఏదేమైనా ఈ రెండు వర్గాల పోరులో చింతలపూడి కేడర్ రెండుగా చీలిపోతోంది.

# గ్రౌండ్ లోకి వెళితేనే సమస్యలు...

గుంటూరు, మే 26, :నిండు పున్నమి వేళ చంద్రుడు కాంతులు చూడతరమా అంటారు కవులు. అలాగే అధికారంలో ఉన్నపుడు చంద్రబాబు వైభవం కూడా పౌర్ణమి చంద్రుడిలాగే తళతళలాడేది. కానీ ఓడిన తరువాత మబ్బులు పట్టిన చంద్రుడు అయిపోయారు. సరే మబ్బులు తాత్కాలికం. అవి చెదిరిన నాడు మళ్ళీ వెన్నెల వస్తుంది. పున్నమి కళతో పులకిస్తుంది. మరి చంద్రబాబుని ఆయన తెలుగుదేశం పార్టీని కమ్ముకున్న మబ్బులు వీడిపోయేది ఎన్నడు, ఎపుడు అన్నదే తమ్ముళ్ల చర్చ. అయితే ఏ మబ్బులు అన్న ప్రశ్న కూడా దాని వెనకాలే వస్తోంది మరి.నాయకుడికీ ప్రజలకు మధ్య వారధిగా మీడియా ఉండాలి. కానీ చంద్రబాబు చేసుకున్న పుణ్యమో పాపంమో తెలియదు కానీ అడ్డంగా అనుకూల మీడియా నిలబడిపోయింది అన్న విమర్శలు అయితే ఉన్నాయి. తెలుగుదేశం గురించి జనాలు ఏమనుకుంటున్నారో తెలియనివ్వని కారణంగానే 2019 ఎన్నికల్లో చంద్రబాబు ఘోరంగా ఓడారు. ఇక గడచిన రెండేళ్ళ కాలంలో అయినా చంద్రబాబుకు బాకా ఊదుతున్న మీడియా కొంతలో కొంత నిజాయతీగా పనిచేసిందా అంటే అదీ లేదు. జగన్ ఫేక్ సీఎం, ఆయనది గెలుపే కాదు అంటూ చంద్రబాబుని సంతృప్తి పెడుతోంది. మరి ఈ మధ్యన జరిగిన లోకల్ బాడీ ఎన్నికల్లో కూడా టీడీపీ చావు దెబ్బ తిన్నది. దానిని కూడా మసిపూసి మారేడుకాయ చేసే పనిలోనే అనుకూల మీడియా ఉండడమే దారుణం.ఎంతసేపూ చంద్రబాబుని చాణక్యుడు, దీక్షాదక్షుడు అంటూ పొగడడమే తప్ప క్షేత్ర స్థాయిలో టీడీపీ సీన్ ఏంటి అన్నది కళ్లకు కట్టినట్లుగా చూపించే ధైర్యం అనుకూల మీడియాకు లేదనే అంటున్నారు. చంద్రబాబును ఎన్నుకోక జనాలు తప్పు చేశారు అన్న భావన కల్పిస్తే ఇక టీడీపీ ఆత్మ విమర్శ ఎందుకు చేసుకుంటుంది. అదే సమయంలో జగన్ కి పాలన చేతకాదు, ఆయన ఏ క్షణమైనా జైలు లోకి పోతాడు. ఆయన మీద తీవ్ర వ్యతిరేకత ఉంది అంటూ అల్లే కథనాలతో సైకిల్ పరుగులు తీస్తుందా అన్నదే పెద్ద డౌట్ అంటున్నారు. వాస్తవాలు తెలియకపోవడం వల్లనే తిరుపతి ఉప ఎన్నికల్లో వైసీపీ సాధించిన విజయాన్ని కూడా తప్పుగా టీడీపీ పెద్దలు అర్ధం చేసుకుంటున్నారు.క్షేమం కోరుకునే వారు ఎవరైనా నిజాన్ని నిష్టూరమైనా చెబుతారు. కానీ చంద్రబాబును ముఖ్యమంత్రిగా చూడాలనుకునే వర్గాలు, ఆయన సొంతమని భావించే మీడియా మాత్రం ఆ పని అసలు చేయడంలేదు. ఆ పత్రికల వార్తలు చదివితే ఎన్నికలు ఎపుడు పెట్టినా చంద్రబాబు సీఎం అని తమ్ముళ్ళు ఉప్పొంగిపోవడం ఖాయం. కానీ జనాల్లోకి వెళ్ళి తమ పట్ల ఎందుకు వ్యతిరేక భావం పెంచుకున్నారు, అసలు టీడీపీ ఏ విధంగా తన విధానాన్ని మార్చుకుని జనాలకు చేరువ కావాలి అన్నది కనుక కచ్చితమైన ఆలోచన చేస్తే టీడీపీ పుంజుకుంటుంది.

అనుకూల మీడియా చెప్పని నిజం ఏంటి అంటే ఈ రోజుకీ మెజారిటీ జనాల్లో జగన్ పట్ల మోజు ఉంది. మరి ఇది తెలిస్తే కదా తెలుగుదేశం కొత్త స్టెప్ వేసేది. ఆ మబ్బులు వీడేది. మరి మీడియానే తన బలం అనుకుంటున్నా టీడీపీ అధినాయకత్వం అయినా ఈ అడ్డును తొలగించుకుని బయటకు తొంగి చూడగలదా..

# రాజకీయాల్లో నలిగిపోయిన సుధాకర్



విశాఖపట్టణం, మే 26, :విశాఖ జిల్లా నర్సీపట్నం మత్తు డాక్టర్ సుధాకర్ గుర్తున్నారా. గత ఏడాది కరోనా ఫస్ట్ వేవ్ లో ఆయన హల్ చల్ చేశారు. నాడు దేశమంతటికీ కరోనా అపుడే పరిచయం అయింది. ఢిల్లీలోని ఎయిమ్స్ లాంటి చోటే డాక్టర్లకు పీపీఇ కిట్స్ లేవు. మాస్కుల విషయం కూడా పెద్దగా అవగాహన లేని రోజులు అవి. అలాటి టైమ్ లో మత్తు డాక్టర్ ఏకంగా మీడియాకు ఎక్కి ప్రభుత్వం మీద నిందలు వేశారు. డాక్టర్లకు ఏ సురక్షితమైన పరికరాలు ఇవ్వలేదేని, వారికి కరోనాకు బలి చేస్తారా అంటూ ఆయన ఘాటుగానే మాట్లాడారు. ప్రభుత్వ సర్వీస్ రూల్స్ కి విరుద్ధంగా ప్రవర్తించారని ఆయన్ని ప్రభుత్వం సస్పెండ్ చేసింది. ఆ తరువాత ఆయన మరోసారి విశాఖ వీధుల్లో హడావుడి చేశారు.దాంతో అది కాస్తా హై కోర్టు దాకా వెళ్ళింది. ఆ మీదట మొత్తం వ్యవహారం మీద సీబీఐ విచారణ కూడా జరిపించారు. ఆ నివేదిక ఏంటో ఇంకా చూడాల్సి ఉంది. ఇంతలోనే మత్తు డాక్టర్ సుధాకర్ గుండె పోటుతో మరణించారు అన్న వార్త. ఆయన చావుకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని చంద్రబాబు, లోకేష్ భారీ స్టేట్ మెంట్స్ ఇచ్చారు. మొత్తానికి ఆయన విషయంలో టీడీపీ మరోసారి రాజకీయం మొదలెట్టింది అని వైసీపీ నుంచి విమర్శలు వస్తున్నాయి. అసలు ఇంతకీ డాక్టర్ సుధాకర్ సాధించింది ఏంటి అన్నదే ఇక్కడ చర్చ.ఇదిలా ఉంటే మత్తు డాక్టర్ ఆ రోజున మీడియా ముందు జగన్ సర్కార్ మీద చేసిన విమర్శల వెనక టీడీపీ పెద్దలు ఉన్నారని కూడా వైసీపీ నేతలు ఆరోపించారు. నిజానికి చక్కగా గౌరవంగా సర్కార్ ఉద్యోగం చేసుకునే వైట్ కాలర్ జాబ్ హోల్డర్ రోడ్డు మీదకు ఎందుకు అలా రావాల్సివచ్చింది, ఆయన జీవితం గత ఏడాదిగా ఎందుకు తల్లకిందులు అయింది అన్నది కూడా ఇక్కడ చూడాలి. ఇక ఆయనకు రాజకీయాల్లోకి రావాల్సి వుందని, 2019 ఎన్నికల్లో పాయకరావుపేట నుంచి టీడీపీ టికెట్ ట్రై చేశారని కూడా అప్పట్లో వార్తలు వచ్చాయి. మరి 2024కి హామీ ఇచ్చి ఆయన్ని రాజకీయ ముగ్గులోకి కొందరు దింపారని కూడా ప్రచారం అయితే సాగింది. ఏది ఏమైనా ఒక మంచి డాక్టర్ ఏమీ కాకుండా అనువులు బాయడం మాత్రం దారుణమే.మత్తు డాక్టర్ సుధాకర్ ప్రభుత్వ ఉద్యోగిగా ఉంటూ హద్దులు మీరారు. ఆయనకు ఆ ధైర్యం ఎవరు ఇచ్చారు అన్నది కూడా ఇక్కడ చూడాలి. ఇక ఆయన మీద విశాఖ వీధుల్లో పోలీసులు చేసిన అతి కూడా జగన్ సర్కార్ కి చెడ్డ పేరు తెచ్చి పెట్టింది. మొత్తానికి ఢీ అంటే ఢీ అంటూ సాగుతున్న రెండు పార్టీల రాజకీయాల్లోకి డాక్టర్ సుధాకర్ చొరబడి అన్యాయం అయిపోయారు అన్న మాట మాత్రం అంతటా వినిపిస్తోంది. ఆయన కుటుంబానికి ప్రభుత్వం కోటి రూపాయలు నష్టపరిహారం ఇవ్వాలని చంద్రబాబు డిమాండ్ చేస్తున్నారు. అదే సమయంలో దీన్ని రాజకీయం చేసిన ప్రతిపక్షాలు కూడా ఎంతో కొంత మూల్యం చెల్లించాలిగా అన్న వాదన కూడా మరో వైపు నుంచి వస్తోంది. మొత్తానికి ఒక మంచి డాక్టర్ మాత్రం ఈ లోకం నుంచి అర్ధాంతరంగా అంతర్ధానం కావడం మాత్రం బాధాకరం, దానికి రాజకీయాలే కారణమని అంతా అంటున్నారు.

# ఏవియేషన్ కు కోలుకోలేని నష్టం



ముంబై, మే 26, :కరోనా సంక్షోభం వలన ఎక్కువగా నష్టపోయిన సెక్టార్లలో ఏవియేషన్ ముందుంటుంది. కరోనా ఫస్ట్‌వేవ్ నుంచి కోలుకుంటున్న టైమ్‌లో ఈ సెక్టార్‌పై సెకండ్ వేవ్ కోలుకోలేని దెబ్బ కొడుతోంది. ఒక నెలలో ప్యాసెంజర్ల సంఖ్య కనీసం మూడు సార్లయినా రోజుకి 3.5 లక్షలను దాటితే, ఫుల్ కెపాసిటీతో విమాన సర్వీస్‌లకు అనుమతివ్వడంపై ఆలోచిస్తామని ప్రభుత్వం ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ ఏడాది మార్చిలో ఒక్కసారి కూడా రోజుకి ప్యాసెంజర్ల సంఖ్య 3 లక్షలను క్రాస్ చేయలేదు. ఏప్రిల్‌లో అయితే ఈ సంఖ్య మరింతగా తగ్గింది. కరోనా కేసులు పెరుగుతుండడంతో ముఖ్యంగా ముంబై, ఢిల్లీ, బెంగళూరు వంటి కీలకమైన సిటీలకు వెళ్లే రూట్లలో ట్రాఫిక్ భారీగా తగ్గింది. ఈ ఏడాది ఏప్రిల్ ప్రారంభంలో ప్యాసెంజర్ల సంఖ్య రోజుకి 2.75 లక్షలుగా ఉందని ఇంటర్నేషనల్ కన్సల్టింగ్ కంపెనీ ఐసీఎఫ్ పేర్కొంది. ఏప్రిల్ చివరి నాటికి ఈ సంఖ్య లక్షకు పడిపోయిందని తెలిపింది. దేశంలో కరోనా కేసులు 394 శాతం వరకు పెరిగాయి. దీంతో విమానాల్లో ప్రయాణించేవారు సగానికి పైగా తగ్గిపోయారు. మరోవైపు ట్రాఫిక్ భారీగా పడినప్పటికీ, ఎయిర్‌లైన్ కంపెనీలు మాత్రం తమ సర్వీస్‌లను అంతే వేగంగా తగ్గించుకోలేకపోయాయి. దీంతో కంపెనీలు మరింతగా నష్టపోతున్నాయి. విమాన ప్రయాణికులు తగ్గినప్పటికీ ఫ్లయిట్ సర్వీస్‌లు కేవలం 35 శాతం మాత్రమే తగ్గాయని ఐసీఎఫ్? పేర్కొంది. కరోనా వలన ముంబై?ఢిల్లీ రూట్‌లో ట్రాఫిక్ భారీగా తగ్గిందని ఐసీఎఫ్ డేటా చెబుతోంది. కిందటి నెలలో ఈ రూట్‌లో 1,656 ఫ్లయిట్ సర్వీస్‌లు జరిగాయి. ఈ రూట్‌లో తిరిగే ఫ్లయిట్స్ సంఖ్య ఏప్రిల్ చివరి నాటికి 77 నుంచి 34 కు తగ్గాయి. ఢిల్లీ నుంచి గోవాకు ముందు 40 ఫ్లయిట్లు తిరగగా, ప్రస్తుతం ఇవి 7 కి తగ్గాయి. పోర్టుబ్లెయిర్‌కు వెళ్లే ఎయిర్ రూట్లలో ట్రాఫిక్ బాగా తగ్గింది. ముంబై, ఢిల్లీ, చెన్నై నుంచి ఈ సిటీకి మధ్య తిరిగే ఫ్లయిట్లలో సగానికి పైగా ఆగిపోయాయి. ఎయిర్‌లైన్ కంపెనీలకు ఏప్రిల్ నెల కష్టంగా మారింది. మే నెల మరింత కష్టంగా ఉంటుందని ఎనలిస్టులు అంచనావేస్తున్నారు. ప్యాసెంజర్ల సంఖ్య రోజుకి లక్ష కిందకు పడుతోంది. ఫ్లయిట్ సర్వీస్‌లు కూడా 1000 కిందకు పడిపోయాయి. ఏడాది కిందట ఎయిర్‌లైన్ ఇండస్ట్రీ ఏ పొజిషన్‌లో ఉందో ఇప్పుడూ అదే పొజిషన్‌లో ఉంది. ఇండిగో క్వాలిఫైడ్ ఇన్‌స్టిట్యూషనల్ ఇన్వెస్టర్ల ద్వారా డబ్బులు సేకరించాలని చూస్తుండగా, గో ఫస్ట్ ఐపీఓ ద్వారా ఫండ్స్ సేకరించనుంది. ఎయిర్‌ఏషియా తమ ఆపరేషన్స్‌ను తగ్గించేయగా, విస్తారా బిజినెస్‌ను విస్తరించాలనుకుంటోంది. ప్రస్తుత పరిస్థితులను అధిగమించాలని స్పైస్‌జెట్ ప్లాన్స్ వేస్తోంది. ఐపీఓకి రావాలనుకుంటున్న గో ఫస్ట్, టాటా కంపెనీ ఎయిర్‌ఏషియాలు మార్కెట్లో మారిన పరిస్థితులకు తొందరగా రియాక్ట్ అయ్యాయి. కిందటి నెల ప్రారంభంలో గో ఫస్ట్ సర్వీస్‌లు రోజుకి 201 గా ఉండగా, 30 నాటికి 77 కు తగ్గాయి. అదే ఎయిర్‌ఏషియా సర్వీస్‌లు 161 నుంచి 55 కు తగ్గాయి. ఇండిగో సర్వీస్‌లు మాత్రం అంతే వేగంగా తగ్గలేదని చెప్పాలి. కిందటి నెల 30 నాటికి 883 ఫ్లయిట్ సర్వీస్‌లను ఇండిగో ఆపరేట్ చేసింది. మొత్తం నెలలో 31,516 సర్వీస్‌లను జరిపింది. కంపెనీ మొత్తం సర్వీస్‌లు ఏప్రిల్‌లో కేవలం 28 శాతం మాత్రమే తగ్గాయి. కిందటి నెలలో జరిగిన మొత్తం ఫ్లయిట్ సర్వీస్‌లలో సగం వాటా ఇండిగోదే ఉందని ఐసీఎఫ్ పేర్కొంది. ప్రభుత్వ కంపెనీ ఎయిర్ ఇండియా సర్వీస్‌లు కేవలం 11 శాతం తగ్గాయి. ఈ కంపెనీ సబ్సిడరీ అలియన్స్ ఎయిర్ సర్వీస్‌లు 25 శాతం మేర తగ్గాయి. హైదరాబాద్ కంపెనీ ట్రూజెట్ సర్వీస్‌లు 11 శాతం మేర తగ్గాయి. కాగా, రీజినల్ కనెక్టివిటీ స్కీమ్ (ఆర్‌సీఎస్)? ఉడాన్ రూట్లలో అలియన్స్ ఎయిర్, ట్రూజెట్‌ల సర్వీస్‌లు ఎక్కువగా ఉన్నాయి. ఈ కంపెనీ ప్రభుత్వం అందించే వయబిలిటీ గ్యాప్ ఫండింగ్ సాయపడుతుందని చెప్పొచ్చు. ఏప్రిల్ 1–30 మధ్య స్పైస్‌జెట్ సర్వీస్‌లు 47 శాతం మేర, విస్తారా సర్వీస్‌లు 46 శాతం మేర తగ్గాయి.

## కంభం ఎస్ఐ నాగమల్లేశ్వరావు బాధ్యతలు స్వీకారం




కంభం, మే26(ప్రజాపాలన ప్రతినిధి ):ప్రకాశం జిల్లా కంభం ఎస్ఐ గా నాగమల్లేశ్వరరావు బుధవారం బాధ్యతలు చేపట్టారు. గతంలో ఆయన ఒంగోలు దిశ పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహించారు. ఇక్కడ ఎస్ఐ గా బాధ్యతలు నిర్వహించిన మాధవరావు బేస్తవారపేటకు బదిలీ అయ్యారు.

## సింగరాయకొండలో సంపూర్ణ లాక్ డౌన్

సింగరాయకొండ, మే 26(ప్రజాపాలన ప్రతినిధి), సింగరాయకొండ పట్టణంలో ఈ నెల 29శనివారం మధ్యాహ్నం 12 గంటల నుండి 31సోమవారం ఉదయం 6 గంటల వరకు సంపూర్ణ లాక్ డౌన్ అమలు పరచుటకు సింగరాయకొండ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో మండల టాస్కోఫోర్స్ కమిటీ నిర్ణయించింది. శనివారం మధ్యాహ్నం 12 గంటల నుండి సోమవారం ఉదయం 6 గంటల వరకు ఎలాంటి దుకాణాలు తెరవకుండా ఉండే విధంగా చర్యలు చేపట్టనున్నారు. చేపలు, మాంసం, చికెన్ షాప్ లు, ఫ్రూట్స్ దుకాణాలు అన్ని సంపూర్ణంగా బంద్ పాటించాల్సిందిగా సింగరాయకొండ సిఐ, మండల టాస్క్ ఫోర్స్ కమిటీ తెలిపింది. ఇదే విధముగా శనివారం మధ్యాహ్నం రెండు గంటల నుండి సోమవారం ఉదయం 6 గంటల వరకూ ఎలాంటి వాహనాలు రోడ్లమీద అనవసరంగా తిరగరాదు.ఏపనిలేకుండా మోటార్ సైకిల్ గాని, ఏ ఇతర వాహనాలు గాని రోడ్లమీద తిరిగితే వాహనాలు సీజ్ చేసి లాక్డౌన్ అయిపోయిన అనంతరం వాహనాలు ఇవ్వబడును. కావున ప్రజలు వ్యాపారస్తులు ఈ యొక్క సంపూర్ణ లాక్ డౌన్ ను సహకరించవలసినదిగా కోరారు.

## అలిపిరి మార్గం మూసివేత

తిరుమల, మే 26(ప్రజాపాలన ప్రతినిధి ):అలిపిరి నడక మార్గం మరమ్మతులు జరుతున్న కాణంగా జూన్ 1నుంచి 30వరకు మూసివేయనున్నట్లు టిటిడి బుధవారం ప్రకటించింది. కాలినడకన తిరుమలకు చేరుకోవాలనుకున్న భక్తులు శ్రీవారి మెట్టు మార్గం గుండా చేరుకోవాలని విజ్ఞప్తి చేశారు. శ్రీవారి మెట్టు మార్గానికి భక్తులు చేరుకునేందుకు ఉచిత బస్సులను ఏర్పాటుచేస్తామని టిటిడి అధికారులు తెలిపారు.

## జర్నలిస్ట్ కోవిడ్ పరిహారం రూ 10లక్షలు

ఒంగోలు, మే 26(ప్రజాపాలన ప్రతినిధి ):కోవిడ్ మహమ్మారికి బలైపోతున్న జర్నలిస్ట్ కుటుంబాలను ఆదుకోవడానికి తమిళనాడు ప్రభుత్వం ముందుకు వచ్చింది. నూతన ముఖ్యమంత్రి స్టాలిన్ మంచి నిర్ణయం తీసుకున్నారు. కోవిడ్ బారినపడి అనేకమంది పాత్రికేయులు ప్రాణాలు వదులుతున్నారు. వారి కుటుంబాలు అనాధలుగా మిగిలి పోతున్నారు. నిత్యం వార్తల కోసం పరుగులు తీసే జర్నలిస్టులు అర్ధాంతరంగా ప్రాణాలు కోల్పోతున్న విషయం గమనించిన ముఖ్యమంత్రి స్టాలిన్, కరోనా తో మరణించిన ప్రతి జర్నలిస్టు కుటుంబానికి రూ. 10లక్షలు పరిహారం అందిస్తామని బుధవారం ప్రకటించింది. ఇప్పటికే ఆ ప్రభుత్వం తమిళనాడులో పాత్రికేయులను ఫ్రంట్ లైన్ వారియర్లుగా ప్రకటించింది.

## 1627 మద్యం బాటిళ్లు పట్టివేత



టంగుటూరు, మే 26(ప్రజాపాలన ప్రతినిధి ):ప్రకాశం జిల్లా టంగుటూరు సమీపంలోని టోల్ ప్లాజా వద్ద బుధవారం 1627మద్యం బాటిళ్లను ఎస్ఇబి అధికారులు పట్టుకున్నారు. బెంగళూరు నుంచి ఒక కంటైనర్లో అక్రమంగా కొత్తపట్నం మండలం పట్టపు పాలెంకు మద్యం బాటిళ్లను తరలిస్తున్న నలుగురు వ్యక్తులను ఎస్ఇబి అధికారులు పట్టుకొని వారిపై కేసు నమోదు చేశారు.

## నాటుసారా బట్టిలపై సెబ్ అధికారులు దాడులు

అర్ధవీడు, మే 26 (ప్రజాపాలన ప్రతినిధి ):ెలగలపాయ గ్రామ సమీపంలోని అటవీ ప్రాంతంలో నాటుసారా బట్టీలపై సెబ్ అధికారులు బుధవారం దాడులు చేసారు. ఈ దాడులలో నాటు సారా తయారు చేసేందుకు సిద్ధంగా ఉంచిన 800 లీటర్ల బెల్లపు ఊటను గుర్తించి ధ్వంసం చేశారు . నాటు సారాను తయారు చేయడం అమ్మడం నేరమని అటువంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సెబ్ అధికారులు హెచ్చరించారు.ఈ దాడులలో సెబ్ అధికారులు ఎస్ఐ నగేష్, సిబ్బంది నాగూర్, శ్రీపతి సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.

## వ్యాక్సినేషన్ వేయడం అభినందనీయం - వైయస్సార్ టీచర్స్ ఫెడరేషన్

ఒంగోలు, మే 26(ప్రజాపాలన ప్రతినిధి ):ఉద్యోగ ఉపాధ్యాయులకు వ్యాక్సిన్ వేయాలని తమ ఉపాధ్యాయ సంఘం కోరిన వెంటనే ప్రభుత్వం ప్రత్యేక కేంద్రాలు ఏర్పాటు చేసి వ్యాక్సిన్ వేసే కార్యక్రమం చేపట్టడం శుభ పరిణామమని వైఎస్సార్ టీచర్స్ ఫెడరేషన్ ప్రకాశం జిల్లా ఆర్థిక కార్యదర్శి తన్నీరు బాలాజీ ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు.ఉపాధ్యాయులను కరోనా మహమ్మారి కబళిస్తున్న నేపద్యంలో ఉపాధ్యాయులకు ప్రాధాన్యతనిస్తూ వ్యాక్సిన్ వేసే కార్యక్రమం చేపట్టడం లో ప్రభుత్వం చొరవ చూపడం పట్ల ఉపాధ్యాయుల పక్షాన జగనన్న ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నా మన్నారు.అయితే కరోనా తో అనేక మంది ఉపాధ్యాయులు ప్రాణాలు కోల్పోయారని వారి కుటుంబాలను ఆదుకోవాలన్నారు. వారికి న్యాయం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. దివంగత ఉపాధ్యాయుల కుటుంబాలలోని అర్హులకు కారుణ్య నియామకాలు వెంటనే చేపట్టాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

# రైతు ఉద్యమానికి మద్దతుగా కాంగ్రెస్ దీక్షలు



యర్రగొండపాలెం:మే 26(ప్రజాపాలన ప్రతినిధి ): కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మూడు వ్యవసాయ నల్ల చట్టాలను రద్దు చేయాలని గత ఆరు మాసాలుగా దేశ రాజధాని ఢిల్లీ నడిబొడ్డున లక్షలాదిమంది రైతన్నలు ఉద్యమిస్తున్నా మోడీ ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఏ.వి.సి.సి. సభ్యులు యర్రగొండపాలెం కాంగ్రెస్ పార్టి నియోజకవర్గ ఇన్చార్జి మెడబలిమి వెంకటేశ్వరరావు అన్నారు.కాంగ్రెస్ పార్టి పిలుపు మేరకు,రైతులకు మద్ధతుగా బుధవారం నాడు స్ధానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిరసన దీక్ష చేపట్టారు.అనంతరం ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా రైతన్నలు చేస్తున్న ఉద్యమానికి మద్దతుగా “రైతుల బ్లాక్ డే” గా పరిగణించారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు రైతులను ఆగమ్యగోచరంగా తయారు చేసి ఇప్పుడు కల్లబొల్లి కబుర్లు చెబుతున్నా యని మండిపడ్డారు.ఇలాంటి తరుణంలోనే అసంఘటితంగా ఉన్న రైతుల అభివృద్ధి ఆలోచనలు మారాయి.హర్యాన ,చండీఘడ్, రాజస్థాన్, బీహార్,తమిళనాడు రాష్ట్రాల్లోని రైతులు నూతన వ్యవసాయ రంగ బిల్లుకు వ్యతిరేకంగా పూరించిన నిరసన శంఖారవం ఢిల్లీ నుండి గల్లీ వరకు కదలించింది.రైతులకు సంఘీభావంగా కాంగ్రెస్ పార్టి దేశ వ్యాప్తంగా అఖిలపక్ష పార్టీలతో రైతు సంఘాలతో పోరాటం చేస్తుందని గుర్తు చేశారు.తమ వంతు సాయంగా సంవత్సరమైనా ఉద్యమాన్ని నిర్వహిస్తామని రైతులు తెలిపిన వైనం వ్యవసాయ రంగాన్ని సంఘటిత రంగంగా తీసుకువస్తున్నారని చెప్పుకోవాలని భారత ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయాలంటే వ్యవసాయం రంగం కీలక పాత్ర పోషిస్తోందన్నారు. దేశానికి అన్నం పెట్టే రైతులు,చిన్న,సన్నకారు రైతులు కేంద్ర ప్రభుత్వం తీసువచ్చే వ్యవసాయరంగ బిల్లుని తట్టుకునే శక్తి లేదన్నారు. ఇప్పటికే పండించిన పంటలకు సరైన మద్దత్తు ధర లేక రైతులు విల విలాడుతున్నారని,మరో వైపు ప్రకృతి వైపరీత్యాలతో అల్లాడిపోతున్న రైతులను కేంద్రం తీసుకువచ్చే నల్ల చట్టాలు ఎంతవరకు ఆదుకుంటాయని మండిపడ్డారు.కనీసం అక్షరాలు రాయలేని రైతన్నలు,పక్క ఊరు వెల్లి కూడా అమ్ముకోలేని రైతన్నలు రాష్ట్రం ఎల్లలు దాటి పొరుగు రాష్ట్రంలోకి వెళ్లి ఎలా పంటలను విక్రయిస్తారని ఆయన ప్రశ్నించారు. గుత్తాధిపత్యం ఉన్న ఈ మార్కెట్లు వ్యవసాయరంగంలో ఉన్న అమాయక ప్రజలు తట్టుకోగలరా అని ప్రశ్నించారు.ఈ వ్యవసాయం రంగంలో తీసుకవచ్చిన చట్టాలను మార్చాలని,రైతులను అభివృద్ధి చేయడానికి వ్యవసాయాధారిత పరిశ్రమలను ప్రోత్సహిద్దామన్నారు. దేశంలోని ధనిక కుటుంబాలైన ఆ 11 కుటుంబాల చేతుల్లో దేశ సంపదను పెడుదామా?లేక రైతులకు పునర్జీవం పోద్దామా అని అన్నారు. రైతు ఆత్మహత్యలను ఆపుదామా లేక మనవే ఆత్మహత్యలను ప్రోత్సహిద్దామా? మనకు అన్నం పెట్టే రైతన్నలను కార్పొరేటు వైపు మళ్లీద్దామా అని ప్రభుత్వంపై మండిపడ్డారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దుగ్గెంపూడి బాలకృష్ణారెడ్డి,షేక్ కలాం, దావీదు, మెడబలిమి చంద్రశేఖరరావు, పవన్కుమార్,ప్ర శాంత్, రామకృష్ణ,నరశింహారావు, చెన్నకేశవులు,ప్రదీప్ కుమార్, అజయ్,తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే స్పందించకపోయి ఉంటే



గన్నవరం,ప్రజాపాలన ప్రతినిధి : అర్ధరాత్రి 3.30 గంటలు.గన్నవరం ఎమ్మెల్యే వంశీమోహన్ ఫోన్ రింగవుతోంది..ఉలిక్కిపడి లేచి ఫోన్ లిఫ్ట్ చేశారు.ఒక పాప ఏడుస్తూ మాట్లాడుతోంది.సార్... మా అమ్మకి బాగా సీరియస్గా ఉంది. కరోనా సార్.. 3 రోజుల క్రితమే మా నాన్న కరోనాతో చనిపోయారు. ఇప్పుడు మా అమ్మకి అస్సలు బాగోలేదు. నాకు చాలా భయంగా ఉంది సర్. ఏమీ చేయాలో తెలియడంలేదు. హెల్ప్ చేయండి సార్.. ప్లీజ్..' అని ఏడుస్తోంది. ఒక్కసారి నిద్రమత్తు వదిలి.. నేను చూసుకుంటానమ్మా.. మీ ఇంటి అడ్రస్ చెప్పు అని వంశీ వివరాలు తెలుసుకున్నారు. మీ అమ్మకి ఏం కాదు. నేనున్నాను.. ధైర్యంగా ఉండు. అంతా మంచే జరుగుతుంది.' అని భరోసా ఇచ్చి ఫోన్ కట్ చేశారు.ఆ పాప ఇంటికి వెంటనే తన ఆఫీసు సిబ్బందిని పంపించారు. ఈలోపు విజయవాడ ప్రభుత్వాస్పత్రిలో బెడ్ మాట్లాడారు. పాప తల్లికి వెంటిలేటర్ అవసరం. ఆస్పత్రిలో చేర్పించి వెంటిలేటర్ చికిత్స అందేలా చూశారు. ఆమె ఆరోగ్య పరిస్థితి గురించి ఎప్పటికప్పుడు తెలుసుకుని సొంత మనిషిలా ఏంకావాలో చూసుకున్నారు. 4 రోజులకు ఆమె మెల్లగా కోలుకుంది.ఆ పాప హ్యాపీ.. తండ్రి ఎలాగూ లేడు. కనీసం తల్లయినా దక్కింది.. ఎమ్మెల్యే స్పందించకపోయి ఉంటే పాప అనాథ అయిపోయేది. ఎమ్మెల్యే వంశీమోహన్ చొరవతో ఆ అమ్మాయి జీవితం నిలబడింది..

## కరోనా రోగులకు పూర్వ విద్యార్థుల చేయూత

మార్కాపురం,మే 26(ప్రజాపాలన ప్రతినిధి ): కరోన ఉధృతి నేపథ్యంలో మార్కాపురం ప్రభుత్వ వైద్యశాలలోని రోగులు పడుతున్న అవస్థలు అన్నీ ఇన్నీ కావు. ఈ నేపథ్యంలో రోగుల ఇబ్బందులు తెలుసుకున్న 1983-84 సంవత్సరం జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు స్పందించారు. ముఖ్యంగా వైద్యశాలలో ఆక్సిజన్ తగినంత అందుబాటులో లేక రోగులు పడుతున్న అవస్థలను గుర్తించారు. వైద్యశాలలో చికిత్స పొందుతున్న రోగులకు ఆక్సిజన్ ను నాలుగు రోజులపాటు సరఫరా చేసేందుకు నిధులు సమీకరించారు. సుమారు 70 మంది పూర్వ విద్యార్థులు వారికి చేతనైనంతలో ఆర్థిక సహకారం అందించారు. అందరూ కలిసి రూ.1,07,500 లు, నిధుల సమీకరణకు నాయకత్వం వహించిన కొప్పరపు శ్రీనివాసరావుకు అందించారు. స్థానిక జిల్లా వైద్యశాలలో గురువారం జరిగిన కార్యక్రమంలో మార్కాపురం శాసనసభ్యులు కుందురు నాగార్జునరెడ్డి, మునిసిపల్ చైర్మన్ చిర్లంచర్ల కృష్ణల చేతులమీదుగా ఆ నగదును పూర్వ విద్యార్థులు ఇంచార్జి సూపరింటెండెంట్ డాక్టర్ పగడాల లక్ష్మిరెడ్డికి అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి మాట్లాడుతూ కరోన కష్ట కాలంలో వైద్యశాలలోని రోగులను ఆదుకునేందుకు ఆక్సిజన్ కోసం 1983-84 సంవత్సర 10వ తరగతి పూర్వ విద్యార్థులు ముందుకు రావడం ఆహ్వానించదగ్గ పరిణామం అన్నారు. వీరి స్ఫూర్తితో కరోన రోగుల కోసం మరింత మంది ముందుకు వస్తే మరికొన్ని సమస్యలను కూడా పరిష్కరించవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు డి.మోహన్ రెడ్డి, పి.రామాంజనేయులు, పూర్వ విద్యార్థులు మహర్షి, జాఫర్, యక్కలి శ్రీను, సాదుల వెంకటరెడ్డి, షేక్ మహబూబ్ సుభాని(బాషా), కొప్పుల వెంకటేశ్వర్లు, బొమ్మిరెడ్డి సత్యనారాయణరెడ్డి, వజ్రాల శ్రీనివాసరెడ్డి, ప్రసాద్ పాల్గొన్నారు.

## సెక్షన్ల ఎత్తివేత ఉత్తర్వులు వెనక్కి తీసుకోవాలి - పి.డి.ఎస్.యు రాష్ట్ర కార్యవర్గం డిమాండ్

విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి: రాష్ట్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో 590 సెక్షన్లను ఎత్తివేస్తూ రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి సతీష్ చంద్ర జారీ చేసిన ఉత్తర్వులను తక్షణం వెనక్కి తీసుకోవాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పిడి ఎస్ యు) రాష్ట్ర కార్యవర్గం ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. విద్యార్థుల సంఖ్య తక్కువ ఉన్నదనే పేరుతో సెక్షన్లు రద్దు చేసి ఆ విద్యార్థులను ప్రైవేటు డిగ్రీ కళాశాలలకు తరలించాలనే ఆలోచన సరైంది కాదని పి.డి.ఎస్.యు రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎ.రవిచంద్ర, ఎస్. రామ్మోహన్ లు తెలిపారు. రాష్ట్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో 2020- 21 విద్యా సంవత్సరంలో విద్యార్థుల సంఖ్య పెరిగిందన్నారు. ప్రైవేటు డిగ్రీ కళాశాలలను మరింత ప్రోత్సహించే విధంగా ఉన్నత విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి సతీష్ చంద్ర ఉత్తర్వులు జారీ చేయడం అన్యాయమన్నారు. ఇంకో రెండు నెలల్లో డిగ్రీ ఆఖరి సంవత్సరం విద్యార్థులు పరీక్షలు రాయాల్సి ఉండగా సెక్షన్ల రద్దు పేరుతో ప్రైవేటు కళాశాలలకు వారిని తరలించడం అసమంజసమన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలను నీరుగార్చే ముఖ్య కార్యదర్శి ఉత్తర్వులు తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల తరలింపుపై ఇప్పటికే ఆదేశాలు ఇచ్చిన ఉన్నత విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి వాటిని వెనక్కి తీసుకొని ప్రభుత్వ డిగ్రీ కళాశాలల పటిష్టత పై తగిన కార్యాచరణ చేపట్టాలన్నారు. రాష్ట్రంలోని 148 ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో చదువుతున్న వేలాది మంది విద్యార్థుల భవిష్యత్తు అగమ్యగోచరంగా మారే ప్రమాదముందన్నారు. డిగ్రీ ఆఖరి సంవత్సరం విద్యార్థులు ప్రైవేటు కళాశాలలకు మారితే జ్ఞానభూమి పోర్టల్ లో ఉపకార వేతనాలు, బోధనా ఫీజులు అప్లై చేసుకోవడానికి ఎలా అవకాశం ఉంటుందన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల నుండి ఎనిమిది కిలోమీటర్ల లోపు మూడు మంచి కళాశాలల్లో ఒక కళాశాలను ఎంపిక చేసుకోవాలని ముఖ్య కార్యదర్శి ఉత్తర్వులు ఇచ్చినా విశ్వవిద్యాలయ పరిధిలో అది సాధ్యం కాదన్నారు. డిగ్రీ కళాశాల కమిషనరు, డిగ్రీ ప్రిన్సిపాళ్ళు, ఆర్జెడిలను కనీసం సంప్రదించకుండా ప్రైవేటు డిగ్రీ విద్యను ప్రోత్సహించే విధంగా ప్రిన్సిపల్ సెక్రటరీ ఉత్తర్వులు జారీ చేయడం తీవ్ర అన్యాయమన్నారు. శాశ్వత నియామకాలు చేపట్టి, అదనపు వనాలు ఏర్పాటు చేసి, కనీస వసతులు కల్పించాల్సిన ప్రభుత్వం, ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులను ప్రైవేటు కు తరలించడం తగదన్నారు. సెక్షన్ల రద్దు ప్రక్రియను తక్షణమే విరమించుకోవాలని డిమాండ్ చేశారు.

మాస్టర్ కీ TV
(అంబేడ్కర్ TV)
TV MASTER KEY NEWS FOR EQUALITY
జై భీం,
మీరు నాయకుడిగా ఎదగాలని అనుకుంటున్నారా...?
మీరనుకున్న వార్తలు రావాలని కోరుకుంటున్నారా...?
పెట్టుబడి లేకుండా ఆదాయం పొందాలని అనుకుంటున్నారా...?
మీరూ మీ అసెంబ్లీ నియోజకవర్గం లో
టీవీ ఛానల్ ఓనర్ గా కావాలని అనుకుంటున్నారా...?
అయితే రండి, కదలి రండీ
బహుజనాభివృద్దే.. దేశాభివృద్ధి అని నిరూపిద్దాం
1. ఈ దేశంలో ఉన్న ఫోర్త్ ఎస్టేట్ (మీడియా రంగం) బహుజనుల సమస్యల మీద ప్రచారం చేయడం లేదని మీ అందరికీ తెలుసు. దేశంలోనే మొట్ట మొదటిసారిగా విలేఖరులకు సామాజిక కార్యకర్తలకు, అంబేడ్కర్, పూలే సంఘం నాయకులకు, కనీసం 100 మంది తెలిసిన గ్రూపునాయకులకు టీవీ ఛానల్ ప్రతినిధిగా / యజమానిగా అవకాశం ఇవ్వబడును.
2. జీవిత కాలంలో ఆయా అసెంబ్లీ నియోజకవర్గంలో ప్రతినిధిగా / యజమానిగా నియమించబడును.
3. ఆయా ప్రతినిధికి ప్రకటనల ఆదాయం (Advertising Revenue)లో ప్రకటనలపై 40% ఆదాయం ఇవ్వబడును.
4. వార్తలను స్వేచ్ఛాయతంగా ప్రసారం (Telecast) చేసే వీలు కల్పించబడును.
సంప్రదించండి
Tel No: 9849031420 ,9440918143, 94409 18371, 94400 53858, 93473 50692,8008840506, 9440077239, 7798832998, 76600 27678,
Office: Ambedkar TV Channel, 3rd Floor, Dault Plaza, Main Road, Besides Bata Showroom, Lakdi ka pool, Hyderabad - 500004
E- mail : ambedkartvchannel2018@gmail.com www.ambedkartv.org

ప్రజాపాలన

సంపాదకీయం

గురువారం 27, మే 2021

# లాక్‌డౌన్ - పేద శ్రామిక ప్రజలు

లాక్‌డౌన్ కారణంగా గ్రామీణ ప్రాంతాలలో కన్నా పట్టణ ప్రాంతాలలోనే అర్ధాకలి పస్తులు పెరిగాయన్న సంగతి ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది. పట్టణ ప్రాంతాల్లో రేషన్ కార్డులు లేనివారి సంఖ్య ఎక్కువగా ఉండడం మొదటి కారణం. అందువలన వారికి ప్రజా పంపిణీ ద్వారా ఆహార దినుసులు అందుబాటులో లేకుండా పోయాయి. ఈ కరోనా కష్టకాలంలో ఉపాధి హామీ పథకం గ్రామీణ ప్రాంతాల్లో ప్రజానీకాన్ని కొంతవరకూ ఆదుకుంది. అటువంటి పథకం ఏదీ పట్టణ ప్రాంతాలకు లేదు. పట్టణ పేదలను ఈ కష్టకాలంలో ఆదుకునే ప్రత్యామ్నాయం ఏదీ లేకుండా పోయింది. ఇది రెండవ కారణం.

2020 మార్చి 24న మరో నాలుగు గంటల్లో దేశమంతటా లాక్‌డౌన్ అమలు జరగనున్నట్టు నరేంద్రమోడీ ప్రకటించారు. ఆ లాక్‌డౌన్ మే నెలాఖరు వరకూ కొనసాగింది. ఆ తర్వాత కూడా స్థానికంగా అక్కడక్కడా లాక్‌డౌన్ లు కొనసాగినా, దేశం మొత్తంమీద లాక్‌డౌన్ మళ్ళీ విధించలేదు. ఆ లాక్‌డౌన్ పేద శ్రామికులకు ఎక్కడా లేని కష్టాలను తెచ్చిపెట్టింది. వారిలో ముఖ్యంగా వలస కార్మికులు పడిన పాట్లు మొత్తం ప్రపంచం దృష్టిలో సైతం పడ్డాయి. తక్కిన దేశాలలో లాక్‌డౌన్ కి, మన భారతదేశంలో లాక్‌డౌన్ కి ఒక తేడా ఉంది. ట్రంప్ హయాంలోని అమెరికాతో సహా తక్కిన దేశాల్లో లాక్‌డౌన్ కారణంగా ఆదాయాలు కోల్పోయిన వారికి నష్టపరిహారం ఇచ్చారు. మన దేశంలో మాత్రం అటువంటిదేమీ లేదు (ఎక్కడో కొద్ది మంది ఎంపిక చేసుకున్నవారికి చాలా స్వల్ప మొత్తాలు ఇచ్చారు. అంతే). లాక్‌డౌన్ కారణంగా ఏంతోమంది పేద శ్రామికులు ఆదాయాలు కోల్పోయి నిరాధారంగా, ఆకలి బాధతో బతకవలసిన స్థితికి నెట్టబడ్డారు. లాక్‌డౌన్ ఎత్తివేసి కొన్ని నెలలు గడిచినా, వారిస్థితి నుండి ఇంకా కోలుకోనేలేదు.

కొన్ని పౌర సంస్థలు కలిసి 'హంగర్ వాచ్' అనే పేర ఒక సర్వే నిర్వహించారు. గత అక్టోబర్ నెలలో ఈ సర్వే జరిగింది. ఈ సర్వేలో కలిసిన వారినుండి ఆదాయాల, వ్యయాల లెక్కలు, గణాంకాలు సేకరించడం కాకుండా వారికి కలిగిన అభిప్రాయాలను యథాతథంగా సేకరించారు. సర్వేలో వెల్లడైన విషయాలు చేదు వాస్తవాలను బైట పెట్టాయి. సర్వే చేసినవారు దాదాపు 4000 మందిని కలిశారు. వారిలో 53.5 శాతం- అంటే సగం కన్నా ఎక్కువమంది- కుటుంబాలు మార్చి 2020 లో వాడిన గోధుమ లేదా బియ్యం కన్నా అక్టోబర్ లో వాడినది తగ్గింది. ఇక పప్పుధాన్యాలు, ఆకుకూరలు, గుడ్లు, మాంసం వంటి దినుసుల వినియోగం తగ్గిపోయిన కుటుంబాల శాతం అంతకన్నా ఎక్కువగానే ఉంది. 62 శాతం కుటుంబాల ఆదాయం లాక్‌డౌన్ కన్నా ముందు ఉన్న స్థాయితో పోల్చితే అక్టోబర్ నాటికి తగ్గిపోయింది. లాక్‌డౌన్ కు పూర్వం పనులకు పోయినవారికన్నా ఆ తర్వాత కాలంలో పనులకు పోతున్న వారి సంఖ్య పెరిగింది. కుటుంబ ఆదాయాలు తగ్గిపోతున్నందున, ఎక్కువమంది పనులకు పోవలసిన అగత్యం ఏర్పడింది. సర్వే పరిమితంగానే జరిగి వుండొచ్చు. కాని జరిగిన మేరకైనా చూసినప్పుడు లాక్‌డౌన్ కారణంగా కొంతమందికైనా కడుపులు నిండని స్థితి ఏర్పడిందని స్పష్టం అవుతోంది. హంగర్ వాచ్ సర్వే ప్రత్యేకించి బలహీన వర్గాలపైన, తరగతుల పైన కేంద్రీకరించిందన్నది ఇక్కడ గమనంలో ఉండాలి. గ్రామీణ ప్రాంతాలతో పోల్చితే పట్టణ ప్రాంతాలలో ఆహార దినుసుల వినియోగం తగ్గిపోయిన కుటుంబాలు (కరోనా పూర్వపు కాలంతో పోల్చినప్పుడు) ఎక్కువశాతం ఉన్నాయని హంగర్ వాచ్ అధ్యయనంలో తేలిన అంశం మరింత ఆశ్చర్యాన్ని గొలుపుతోంది. ఇది ముందు ఊహించినదానికి భిన్నంగా ఉంది. సాధారణంగా అర్ధాకలి పస్తులు, పోషకాహారలేమి వంటివి పట్టణ ప్రాంతాల్లో కన్నా గ్రామీణ ప్రాంతాల్లోనే ఎక్కువ. పోషకాహారం పొందగలుగుతున్న వారెందరన్న కొలబద్దతో పేదరికాన్ని అంచనా వేసినప్పుడు గ్రామీణ ప్రాంతాలలోనే పేదరికం ఎక్కువగా ఉందని ప్రతిసారీ మన అధ్యయనాలు వెల్లడి చేస్తున్నాయి. అందుచేత లాక్‌డౌన్ కారణంగా గ్రామీణ ప్రాంతాలలో కన్నా పట్టణ ప్రాంతాలలోనే అర్ధాకలి పస్తులు పెరిగాయన్న సంగతి ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది. ఇలా పెరగడానికి రెండు కారణాలు ఉన్నాయని చెప్పవచ్చు. పట్టణ ప్రాంతాల్లో రేషన్ కార్డులు లేనివారి సంఖ్య ఎక్కువగా ఉండడం మొదటి కారణం. వీలుంటుంది. అదే, మన దేశంలో మాదిరిగా ఎటువంటి ఆర్థిక తోడ్పాటూ అందకుండా ఉన్నట్టైతే యథాతథ స్థితి మొదలుకాదు. లాక్‌డౌన్ కాలంలో శ్రామిక ప్రజల ఆదాయాలు పడిపోకుండా నిలబెట్టగలిగితే ఆహార దినుసులను, ఇతర వినిమయ వస్తువులను వారు అదే స్థాయిలో కొనుగోలు చేయగలుగుతారు. అదే విధంగా వారి ఋణ భారం అదనంగా పెరిగిపోదు. ఉత్పత్తి లాక్‌డౌన్ కాలంలో నిలిచిపోతుంది గనుక, శ్రామిక ప్రజల అవసరాలను తీర్చడానికి వ్యాపారులు వారివద్దనుండే సరుకుల నిలవలను కరిగిస్తారు. ఒకసారి లాక్‌డౌన్ ఎత్తివేశాక ఉత్పత్తి తిరిగి ప్రారంభం అవుతుంది. కార్మికులకు ఆదాయాలు రావడం తిరిగి మొదలౌతుంది. వారి వినిమయం మాత్రం యథాతథంగా కొనసాగుతుంది. వ్యాపారులు తమ వద్ద నిల్వలను తిరిగి మామూలు స్థాయికి తిరిగి కోలుకోవాలన్నా, శ్రామిక ప్రజలు దుర్భర దారిద్ర్య పరిస్థితి నుండి బైట పడాలన్నా వారి ఆదాయాల స్థాయి లాక్‌డౌన్ కాలంలో పడిపోకుండా ఆర్థిక తోడ్పాటు అందించడం అవసరం. తెలివిమాలిన మోడీ ప్రభుత్వం ఈ పని చేయలేదు. శ్రామిక ప్రజలలో చాలామంది ఆదాయాలను దాదాపు సున్నా కి తీసుకొచ్చింది. దీని పర్యవసానాలు ఏవిధంగా ఉంటాయో హంగర్ వాచ్ వెలుగులోకి తెచ్చింది. మధ్యంతరంగా సగంలో నిలిచిపోయిన మౌలిక వసతుల కల్పన ప్రాజెక్టులను పూర్తి చేయడానికి కేంద్రం ఖర్చు చేయనున్నదని, దానితో ఆర్థిక వ్యవస్థ కోలుకోడానికి కావలసిన ప్రేరణ లభిస్తుందని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటించారు. అందుకోసం ఎంత మొత్తాదులో ఖర్చు చేయనున్నారన్నది అసలు ప్రశ్న. లాక్‌డౌన్

అందువలన వారికి ప్రజా పంపిణీ ద్వారా ఆహార దినుసులు అందుబాటులో లేకుండా పోయాయి. ఈ కరోనా కష్టకాలంలో ఉపాధిహామీ పథకం గ్రామీణ ప్రాంతాల్లో ప్రజానీకాన్ని కొంతవరకూ ఆదుకుంది. అటువంటి పథకం ఏదీ పట్టణ ప్రాంతాలకు లేదు. పట్టణ పేదలను ఈ కష్టకాలంలో ఆదుకునే ప్రత్యామ్నాయం ఏదీ లేకుండా పోయింది. ఇది రెండవ కారణం. హంగర్ వాచ్ నివేదిక నుండి కొన్ని ముఖ్యమైన నిర్ధారణలకు రావచ్చు. లాక్‌డౌన్ కాలంలో ఎటువంటి తోడ్పాటూ అందకపోవడం కారణంగా పేదరికం, అర్ధాకలి పెరగడం, నిరాధారంగా మిగిలిపోయినవారు పెరగడం సంభవించింది. ఇది అనివార్యం. ఐతే, ఈ పరిస్థితి అంతే తీవ్రంగా లాక్‌డౌన్ అనంతర కాలంలో కూడా కొనసాగడం కొట్టవచ్చినట్టు కనపడే విషయం. సాధారణంగా లాక్‌డౌన్ కాలంలో ఉత్పత్తి నిలిచిపోతుందని, ఒకసారి లాక్‌డౌన్ ఎత్తివేశాక ఉత్పత్తి యథాతథంగా తిరిగి ప్రారంభమౌతుందని అందరమూ భావిస్తాం. కాని లాక్‌డౌన్ కాలంలో శ్రామిక ప్రజలకు ఇతరత్రా ఆర్థిక తోడ్పాటు అందినట్టైతే ఈ విధంగా జరిగే పెంచుకోవలసి వుంది గనుక మామూలు స్థాయికన్నా ఎక్కువగా ఉత్పత్తి ని చేయవలసిన స్థితి వస్తుంది.

అదే లాక్‌డౌన్ కాలంలో శ్రామికులకు ఎటువంటి ఆర్థిక తోడ్పాటూ అందకపోతే వారి ఆదాయం ఏమీ ఉండదు గనుక వారి వినిమయం బాగా తగ్గుతుంది. అలా తగ్గించుకున్నా, అందుకోసం వారు అప్పులు చేయవలసి వస్తుంది. లాక్‌డౌన్ ఎత్తివేసిన తర్వాత ఉత్పత్తి యథాతథంగా పూర్వపు స్థాయిని చేరుకుందనుకున్నా శ్రామిక ప్రజల వినిమయం మాత్రం యథాతథ స్థితికి రాదు. ఎందుకంటే వారు లాక్‌డౌన్ కాలంలో చేసిన అప్పులు తీర్చడానికి తమకు వచ్చిన ఆదాయాల్లో నుండి కొంతభాగం కేటాయించవలసి వుంటుంది. ఆ అప్పులు పూర్తిగా తీరిపోయే వరకూ వారి వినిమయం పూర్వపు స్థాయికి చేరుకోదు. వినిమయం బట్టి ఉత్పత్తి ఉంటుంది. వినిమయం తగ్గింది గనుక ఉత్పత్తి కూడా పూర్వపు స్థాయికి చేరుకోదు. అంటే ఆర్థిక వ్యవస్థలో ఉత్పత్తి, వినిమయం-రెండూ కరోనా పూర్వపు స్థితికి చేరుకోవు. అందుచేత ఆర్థిక వ్యవస్థ కోలుకోవడం కూడా అరకొరగానే జరుగుతుంది. అందుచేత ఆర్థిక వ్యవస్థ కు మునుపు ఏ స్థాయిలో ఖర్చు చేశారో, అదే స్థాయిలో ఇప్పుడూ చేస్తే, శ్రామిక ప్రజల కొనుగోలు శక్తి ఏమీ అదనంగా పెరగదు. లాక్‌డౌన్ కాలంలో చేసిన అప్పులకు వాయిదాలు కట్టడానికి కొంత భాగం పోతే తక్కిన భాగంతోటే వారు ఏ కొనుగోలు అయినా చేయగలుగుతారు. అందువల్ల మొత్తం డిమాండ్ లాక్‌డౌన్ అనంతర కాలంలో కూడా పూర్వపు స్థాయికి తిరిగి చేరుకోదు. అంటే ఆర్థిక వ్యవస్థ మామూలు స్థాయికి తిరిగి కోలుకోవడం జరగదు. అలా కోలుకోవాలంటే మౌలిక వసతుల కల్పనపై ప్రభుత్వం పెట్టే ఖర్చు లాక్‌డౌన్ పూర్వపు కాలంలో చేసిన ఖర్చు కన్నా చాలా ఎక్కువ మొత్తాదులో పెంచాలి. పడిపోయిన శ్రామిక ప్రజల కొనుగోలు శక్తి వలన డిమాండ్ లో ఏర్పడే తరుగుదలను అది భర్తీ చేయగలిగేంతగా ఉండాలి. ఇలా పరోక్షంగా మౌలిక వసతుల కల్పనపై ఎక్కువ ఖర్చు చేయడం కన్నా నేరుగా ఆ శ్రామిక ప్రజలకు నగదు చెల్లించడం ద్వారా వారి కొనుగోలు శక్తిని నిలబెట్టడమే మెరుగు. లాక్‌డౌన్ అనంతరం కూడా ఆ విధంగా నగదు చెల్లింపులను కొనసాగించవచ్చు. లాక్‌డౌన్ అనంతరం కొంత తగ్గిన ఉత్పత్తి స్థాయి, తగ్గిన ఆదాయాల వలన ఏర్పడిక కొరతను భర్తీ చేయగలిగే మేరకు ఈ నగదు చెల్లింపులు జరగాలి. అప్పుడు మాత్రమే పూర్వపు స్థాయికి వినిమయం పెరుగుతుంది. లాక్‌డౌన్ కాలంలో ఇటువంటి చెల్లింపులేవీ చేయనందున దాని ప్రభావం లాక్‌డౌన్ అనంతర కాలంలో కూడా పడుతోంది. దానివలన ఆర్థిక వ్యవస్థ కోలుకోవడం కూడా సాధ్యం కావడంలేదు. నేరుగా శ్రామిక ప్రజలకు నగదు చెల్లింపులు చేస్తే వారి దారిద్ర్యం ఉపశమించడమే గాక, వారు ఆ సొమ్ముతో కొనుగోలు చేసే సరుకులన్నీ దేశీయంగా ఉత్పత్తి చేసినవే ఎక్కువగా ఉంటాయి. దిగుమతి చేసుకోవలసినవి పెద్దగా ఉండవు. అందువలన ప్రభుత్వం చేసే ఖర్చు దేశీయ డిమాండ్ ఎక్కువగా పెరగడానికి తోడ్పడుతుంది. అందువలన దేశంలో ఉపాధి అవకాశాలు మరింత పెరగడానికి దోహదం చేస్తుంది. శ్రామిక ప్రజలకు ఉచితంగా పంపిణీ చేసే ఆహార ధాన్యాలను ఇక్కడ ప్రభుత్వం చేసే నగదు చెల్లింపులలో భాగంగా పరిగణించకూడదు. ఉచితంగా ఆహార ధాన్యాలు ఇవ్వడం మంచిది. అవసరం కూడా. కాని దానివలన ఆర్థిక వ్యవస్థ పెరగడానికి ఎటువంటి ప్రేరణా కలగదు. అది కేవలం భారతీయ ఆహార సంస్థ వద్ద పేరుకుపోయిన నిల్వలను కొంత తగ్గించడానికి మాత్ర మే ఉపయోగపడుతుంది. దానితో బాటు నేరుగా నగదు చెల్లింపులు చేసినప్పుడే ఆర్థిక వ్యవస్థ కోలుకో దానికి తగిన ఊపు లభిస్తుంది. ఇప్పుడు ఉపాధి లేని ప్రతీ కుటుంబానికీ నెలకు రు.6000 కనీసం చెల్లించాలని ప్రధానికి ప్రతిపక్ష నాయకులు లేఖ రాశారు. ఆ విధంగా ప్రతీ ఇంటికీ మూడు నెలలపాటు నగదు చెల్లించినా, అందుకయ్యే ఖర్చు మన జిడిపిలో కేవలం 2 శాతమే. ఆమాత్రం లోటును తేలికగా సర్దుకో వచ్చు. కాని మోడీ ప్రభుత్వా నికి తెలివితక్కువతనంతో బాటు పిరికితనం కూడా ఉంది. అందుకే ప్రజలు ఇంత దుర్భర పేదరి కంతో నలిగిపోతున్నా, ఆర్థిక వ్యవస్థ తీవ్ర సంక్షోభంలో చిక్కుకున్నా ధైర్యం చేయలేకపోతోంది. అంతర్జాతీయ ద్రవ్య పెట్టుబడి నిర్దేశించిన పరిమితుల ను దాటుకుని వ్యవహరించలేకపోతోంది.

# భరోసా ఇవ్వని బడ్జెట్

జగన్ మోహన్ రెడ్డి గారు ముఖ్యమంత్రి అయినప్పటి నుండి తాను వాగ్దానం చేసినట్లుగా నవరత్నాల పేరుతో సంక్షేమ పథకాలకు పెద్దపీట వేశారు. కాని వాటికే పరిమితమవడం ప్రభుత్వమే ప్రకటించినట్లుగా సుస్థిర అభివృద్ధి, పేదలకు ఊరట కలిగించదు. కరోనా కష్టకాలంలో మందులు, వైద్యం ఉచితంగా లభిస్తేనే బయటపడగలుగుతారు. కానీ రాష్ట్ర ప్రభుత్వ వైద్య నిధులు 20 శాతమే పెంచింది. అది అవసరాలకు సరిపోయేది కాదు. టీకాలకే దాదాపు రూ.3 వేల కోట్లు కావాలి. ఇప్పటికే టీకాల కార్యక్రమం ఆలస్యమైంది. ఇప్పటికైనా ఆరోగ్య రంగానికి ప్రాధాన్యతనిచ్చి నిధులు కేటాయించాలి. కాని ఈ బడ్జెట్ ప్రజలకు ఆ భరోసాను ఇవ్వలేకపోయింది. గురువారం ఒక్కరోజు జరిగిన రాష్ట్ర శాసనసభ 2021-22 సంవత్సరానికి రూ. 2 లక్షల 29 వేల కోట్లతో జమాఖర్చు లెక్కల్ని ప్రవేశ పెట్టింది. ఏప్రిల్ ఒకటి నుండి ఖర్చు చేయాల్సిన ప్రతి పైసాకు బడ్జెట్ ఆమోదం కావాలి. కరోనా తీవ్రంగా ముంచుకొచ్చిన నేపధ్యంలో అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు వాయిదా వేసి రాష్ట్ర ప్రభుత్వం ఆర్డినెన్సును తీసుకొచ్చింది. దాన్ని ఆమోదించడం కోసమే ఈ ఒక్కరోజు తతంగం. ప్రధాన ప్రతిపక్ష పార్టీ తెలుగుదేశం ఈ సమావేశాలను బహిష్కరించింది. గతంలో వైయస్సార్ కాంగ్రెసు చేసిన పొరపాటునే ఇప్పుడు తెలుగుదేశం చేస్తోంది. ప్రతిపక్ష బాధ్యత నెరవేర్చకపోవడం అంటే ప్రజల విశ్వాసానికి గండి కొట్టడమే. నల్లేరు మీద బండిలాగా అధికార పార్టీ బడ్జెట్ ను ఆమోదింపచేసుకుంది. ఆర్థిక మంత్రి ఉపన్యాసంలో చరిత్ర పాఠాలకే సగం పోయింది. మార్చిలో కరోనా ఇంత ఉధృతంగా లేనప్పుడు అసెంబ్లీ సమావేశాలు నడిపి ఉంటే మరింత అర్థవంతంగా చర్చ జరిగి ఉండేది. అసెంబ్లీ సమావేశాలు జరిపే అవకాశం ఉన్నా ఆర్డినెన్సుల దారి ఎంచుకోవడం ప్రజాస్వామ్య వ్యవస్థకు మంచిది కాదు. రాష్ట్ర ప్రజల ప్రయోజనాలతో ప్రత్యక్షంగా ముడిపడి ఉన్న ఇంత ముఖ్యమైన సమావేశాలు ఏ చర్చా లేకుండా ముగిసిపోవడం చాలా విచారకరం. అందుకే దీన్ని బడ్జెట్ సమావేశం అనే కన్నా జమా ఖర్చుల పద్దుల మీటింగు అంటే సరిపోతుంది.

## అప్పుల కుంపట్లో ఆర్థిక వ్యవస్థ

ఈ బడ్జెట్ లో ప్రధాన పద్దులన్నీ నవరత్నాల చుట్టూ తిరిగాయి. 22 రకాల పథకాలకు రూ.48 వేల కోట్లు కేటాయిస్తున్నట్లు ప్రకటించింది. ఇందుకు గాను రానున్న సంవత్సరం మరో రూ.50 వేల కోట్లు అప్పు చేయాల్సి ఉంటుంది. ఇప్పటికే రూ.3 కోట్ల 55 వేల కోట్లు అప్పుండగా దానిపై ప్రతి సంవత్సరం రూ.23 వేల కోట్లు వడ్డీలు చెల్లిస్తున్నది. తెచ్చే అప్పులో సగం వడ్డీలకే పోతుంటే ఇక సుస్థిరాభివృద్ధి ఎలా సాధ్యం? గత సంవత్సరం రాష్ట్ర స్థూల ఉత్పత్తి 2 పాయింట్ 6 శాతం పడిపోయింది. జాతీయస్థాయిలో 8 శాతం పడిపోగా అంతగా మెరుగ్గా ఉన్నామని అసెంబ్లీకి సమర్పించిన ఆర్థిక సర్వేలో పేర్కొన్నారు. వ్యవసాయ రంగంలో 4 శాతం అభివృద్ధి నమోదు కాగా పారిశ్రామిక, సేవా రంగాల్లో పతనం కనిపిస్తుంది. ప్రభుత్వ ఖజానాకు పన్ను ఆదాయం రూ.300 కోట్లు తగ్గింది. ఖర్చు రూ.18 వేల కోట్లు అదనంగా పెరిగింది. ఈ బడ్జెట్లో రాష్ట్రం, కేంద్రం నుండి వచ్చేది కాక అదనంగా రూ.52 వేల కోట్లు ఆదాయం పెరుగుతుందని అంచనా. నేటి సంక్షోభంలో ఇది వాస్తవ రూపం ధరిస్తుందని భావించగలమా? ప్రజలపై అదనపు భారం మోపకుండా ఏ విధంగా సమకూర్చుకుంటుంది? ప్రభుత్వ ఆస్థులు అమ్మి ఆదాయం సమకూర్చుకోవాలన్న ఆలోచన రాష్ట్రాన్ని మరింత దివాళా తీయిస్తుంది. కేంద్రం నుండి న్యాయంగా రావాల్సిన వాటాను తెచ్చుకోడానికి, ఒత్తిడి తేవడానికి భయపడుతోంది. అప్పుడు సంక్షేమ పథకాలకు గండి పడుతుంది. ఇప్పటికే ఈ బడ్జెట్లో దళిత, గిరిజనాభివృద్ధికి, రేషను బియ్యానికి నిధులు పెరగలేదు. వ్యవసాయానికి తగ్గింది. మహిళలు, పిల్లలకు ప్రత్యేక బడ్జెట్ ప్రకటించడం ద్వారా వారి హక్కుల్ని గుర్తించినట్లయింది.

## పథకాలు మంచిదే... కరోనాలో ఊరట ఏదీ ?

ఈ పథకాల పేర్లతోనైనా ప్రజలకు నేరుగా డబ్బు చేరవేయడం మంచిదే. కరోనా మహమ్మారి జనాన్ని ముంచి వేస్తున్న సమయంలో ఆ సంక్షోభ భారాన్ని కొంతవరకైనా అధిగమించడానికి ఈ నగదు బదిలీ పథకాలు పనికి వస్తున్నాయి. కాని బడ్జెట్ అంతా దానికే పరిమితమైతే కరోనా గండాన్ని ఎదుర్కోడానికి నిధులెక్కడ నుండి వస్తాయి. అందుకే ఈ బడ్జెట్ కష్టకాలంలో ప్రజలకు భరోసా ఇచ్చేదిగా లేదు. జగన్ మోహన్ రెడ్డి గారు ముఖ్యమంత్రి అయినప్పటి నుండి తాను వాగ్దానం చేసినట్లుగా నవరత్నాల పేరుతో సంక్షేమ పథకాలకు పెద్దపీట వేశారు. కాని వాటికే పరిమితమవడం ప్రభుత్వమే ప్రకటించినట్లుగా సుస్థిర అభివృద్ధి, పేదలకు ఊరట కలిగించదు. కరోనా కష్టకాలంలో మందులు, వైద్యం ఉచితంగా లభిస్తేనే బయటపడగలుగుతారు. కానీ రాష్ట్ర ప్రభుత్వ వైద్య నిధులు 20 శాతమే పెంచింది. అది అవసరాలకు సరిపోయేది కాదు. టీకాలకే దాదాపు రూ.3 వేల కోట్లు కావాలి. ఇప్పటికే టీకాల కార్యక్రమం ఆలస్యమైంది. ఇప్పటికైనా ఆరోగ్య రంగానికి ప్రాధాన్యతనిచ్చి నిధులు కేటాయించాలి. కాని ఈ బడ్జెట్ ప్రజలకు ఆ భరోసాను ఇవ్వలేకపోయింది. జనాన్ని కరోనా మూడు రకాలుగా వేధిస్తోంది. ఒకటి- జబ్బు వస్తుందేమోనన్న భయం, రెండు-వచ్చాక ఎలా ఎదుర్కోవాలన్న ఆందోళన, మూడు- రాకుండా చూసుకోవడం.

రాష్ట్ర బడ్జెట్లో ఇందులో ఏ ఒక్కదానికీ సమాధానం లేదు. ఎన్నికలకు ముందు పాదయాత్ర చేసి జనం గుండె చప్పుడు అర్థం చేసుకున్న జగన్ గారు ఇప్పుడు జనం గుండె చప్పుడు వినడానికే సిద్ధపడటం లేదు. పరిస్థితులను బట్టి జనం ఆలోచనలు కూడా మారుతుంటాయి. నేడు రాష్ట్రంలో ప్రతి ఒక్కరు ఈ కరోనా నుండి ఎలా బయటపడలా అని ఆలోచిస్తుంటే దాన్ని గాలికి వదిలేయడం ఏ మాత్రం సముచితంగా లేదు. అది బడ్జెట్లోనే కాదు అంతకు ముందు కూడా వ్యక్తమైంది. రెండో దశ కరోనా వ్యాపిస్తుండగానే బెడ్లు, ఆక్సిజన్, మందుల కొరత తీవ్రంగా ముంచుకొచ్చింది. దాదాపు ఇరవై రోజుల పాటు ప్రభుత్వం నుండి స్పందనే లేదు. విజయనగరంలో పది మంది రోగులు మరణించాకగానీ ప్రభుత్వం మేల్కోలేదు. ఈలోగా అన్ని జిల్లాలకూ, గ్రామాలకు ఈ రోగం వేగంగా విస్తరించింది. ఇలాంటి స్థితిలో బడ్జెట్లో కరోనాను ఎదుర్కోడానికి ప్రత్యేక ప్యాకేజి ప్రకటిస్తారని ఆశించిన జనానికి నిరాశే మిగిలింది. ముఖ్యంగా ఆశా, మున్సిపల్ వర్కర్లు, అసంఘటిత కార్మికులు, వ్యవసాయ కూలీలు బాగా నష్టపోతున్నారు. నిరుద్యోగులకు ఉపాధి దొరకడం లేదు. వివిధ రకాల పథకాల పేరుతో నిధులు కేటాయించిన ప్రభుత్వం మరో వైపు ఇప్పటికే అమల్లో వున్న అనేక పథకాలకు నిధుల కోత పెట్టింది. వ్యవసాయానికి, ఉచిత వడ్డీ పథకానికి నిధులు తగ్గించింది. హాస్టళ్లకు నిధులు లేనందువల్ల అవి మూతపడే ప్రమాదం ముంచుకొచ్చింది. ఎయిడెడ్ విద్యా సంస్థలకు సహాయం నిలిపివేయడం వల్ల అవి వ్యాపారంగా మారతాయి. పేదవారికి ఆ మాత్రం నాణ్యత కలిగిన విద్య కూడా దొరకదు. రేషను బియ్యం తీసుకోకుంటే కిలోకి తొమ్మిది రూపాయలిస్తున్నట్లు సమాచారం. ఇది భవిష్యత్తులో ఆహార భద్రతను దెబ్బ తీస్తుంది. ఇది కూడా కేంద్ర ప్రజా వ్యతిరేక చట్టాలకు అనుగుణంగా తీసుకున్న చర్యే.

## మరో విద్యా సంవత్సరం కోల్పోనున్న విద్యార్థులు

కరోనాతో విద్యార్థుల భవిష్యత్తు అగమ్యగోచరంగా మారింది. నాడు నేడు పేరుతో ప్రభుత్వ విద్యాలయాలను అందంగా తీర్చిదిద్దారు. కాని వాటిని నడిపే ఆస్కారమే లేకుండా పోయింది. ఇంటి నుండే చదువుకునే పిల్లలకు విద్య అందుబాటులో లేకుండా పోయింది. పరీక్షలు వాయిదా వేయడానికి మీనమేషాలు లెక్కించిన ప్రభుత్వం పిల్లలకు చదువును ఎలా అందుబాటు లోకి తేవాలో ఆలోచన చేయలేదు. ఈలోగా ఎన్‌సిఇఆర్‌టి సిలబస్ తెస్తాననడం, ఎయిడెడ్ స్కూళ్లకు సహాయం ఉపసంహరించుకోవడం వంటి ఆనాలోచిత విధానాలను పైకి తెచ్చింది. మారిన పరిస్థితులలో ప్రజల అవసరం ఒకటైతే ప్రభుత్వం చేస్తున్నది మరొటిగా ఉంది. హాస్టళ్లు మూతపడ్డాయి. దాని స్థానంలో తెచ్చిన 'విద్యా దీవెన' కరోనా కష్టంలో తల్లిదండ్రులకు ఉపశమనంగా మారొచ్చు. కానీ చదువుకునే పిల్లలకు ఎలా ఉపయోగపడుతుంది? పిల్లలున్న చోటికే చదువును తీసుకుపోయే ఎలాంటి ఆలోచనా ఈ బడ్జెట్ చేయలేదు.

## వ్యవసాయానికి గిట్టుబాటు ఏదీ ?

మన రాష్ట్ర జిడిపి కిందికి దిగినా వ్యవసాయాభివృద్ధి ఒక్కటే ముందుకు నడిచింది. ప్రకృతి సహకరించడం, రైతు కూలీల కృషి దీనికి ప్రధాన కారణం. అలాంటి వ్యవసాయ రంగానికి ఈ బడ్జెట్ నిధుల్లో కోత పెట్టింది. ఉచిత వడ్డీకి నిధి సగం తగ్గిపోయింది. అన్ని పంటలకు ధరలు పడిపోయిన స్థితిలో రైతుల్ని ఆదుకోడానికి ప్రభుత్వ జోక్యం నామక:గా మారింది. ప్రతి గ్రామంలో సచివాలయానికి అనుబంధంగా రైతు భరోసా కేంద్రాలు పెట్టారు. రైతులు తమ పంటల్ని అక్కడ రిజస్టరు చేసుకుంటున్నారు. అంతవరకు బాగానే ఉంది. కాని పండించిన ధాన్యాన్ని ఎవరు కొంటున్నారు. రైతు భరోసా కేంద్రానికి వచ్చిన కొనుగోలు కేంద్రం ఉద్యోగి ఆ రిజస్టరు నెంబరు గల రైతును ఆ ధాన్యాన్ని ఫలానా మిల్లుకు తీసుకుపొమ్మని చెపుతాడు. అంటే ప్రభుత్వం నిర్ణయించిన ధరకు మిల్లరు చెల్లిస్తాడని ఎవరైనా భావిస్తారు. కాని తద్భిన్నంగా మిల్లరు ధర తగ్గించి చెల్లిస్తున్నాడు. కాని రికార్డు మాత్రం మద్దతు ధర చెల్లించినట్లు రికార్డు అవుతుంది.

# త్వరలో ఫ్లైఓవర్ల నిర్మాణ పనులు



గుడివాడ, ప్రజాపాలన ప్రతినిధి మే 26: గుడివాడ పట్టణ ప్రజలు భీమవరం, మచిలీపట్నం రైల్వే ట్రాక్ లపై ఫ్లైఓవర్లు లేక పడుతున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని ఫ్లైఓవర్ల నిర్మాణానికి కృషి చేస్తానని మచిలీపట్నం ఎంపీ వల్లభనేని బాలశౌరి ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నారని రాష్ట్ర పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి కొడాలి శ్రీవెంకటేశ్వరరావు (నాని) చెప్పారు. బుధవారం గుడివాడ పట్టణంలోని క్యాంప్ కార్యాలయంలో మంత్రి కొడాలి నాని విలేఖర్లతో మాట్లాడారు. ఫ్లైఓవర్ల నిర్మాణానికి కృషి చేసిన ఎంపీ బాలశౌరికి గుడివాడ నియోజకవర్గ ప్రజల తరపున కృతజ్ఞతలు తెలిపారు. చాలా కాలంగా గుడివాడ - పామర్రు రహదారిపై ఉన్న భీమవరం, మచిలీపట్నం రైల్వే ట్రాక్ కు గుడివాడ పట్టణ పరిధిలోనే ఉన్నాయన్నారు. ఈ రైల్వే ట్రాక్స్ దగ్గర ఫ్లైఓవర్ల నిర్మాణం కోసం ఎంపీ బాలశౌరి పార్లమెంట్ లో, కేంద్ర మంత్రి నితిన్ గడ్కరి, ఆయా శాఖల అధికారులతో చర్చించి కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించారన్నారు. అలాగే పామర్రు నుండి ముదినేపల్లి మీదుగా కైకలూరు వెళ్ళే రోడ్డుకు భూసేకరణ కూడా జరుగుతోందన్నారు. కొత్తగా బైపాస్ రోడ్డును నిర్మించేందుకు కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని, టెండర్లను కూడా పిలిచారన్నారు. మచిలీపట్నం ఎంపీ వల్లభనేని బాలశౌరి మాట్లాడుతూ గుడివాడ ప్రాంత ప్రజలు భీమవరం, మచిలీపట్నం రైల్వే ట్రాక్ ల దగ్గర ఫ్లైఓవర్ల నిర్మాణం కోసం ఎంతో కాలంగా ఎదురు చూస్తున్నారని చెప్పారు. రైళ్ళ రాకపోకల కారణంగా ట్రాఫిక్ కు ఎదురవుతున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని ఫ్లైఓవర్ల నిర్మాణం కోసం అనేకసార్లు పార్లమెంట్ లో మాట్లాడానని, కేంద్ర ప్రభుత్వం దృష్టికి కూడా తీసుకువెళ్ళానన్నారు.

దీంతో లెవల్ క్రాసింగ్ గేట్ నెంబర్ -3 గుడివాడ - మచిలీపట్నం రైల్వే ట్రాక్ దగ్గర ఫ్లై ఓవర్ నిర్మాణానికి రూ. 75 కోట్లు మంజూరయ్యాయని చెప్పారు. అలాగే లెవల్ క్రాసింగ్ గేట్ -52 విజయవాడ - భీమవరం రైల్వే ట్రాక్ దగ్గర ఇంకో ఫ్లై ఓవర్ నిర్మాణానికి రూ. 125 కోట్లు మంజూరయ్యాయని తెలిపారు. రెండు బ్రిడ్జిల డిజైన్లను తయారుచేసి నేషనల్ హైవే అధికారులు, కేంద్ర ప్రభుత్వానికి పంపుతామన్నారు. వచ్చే నాలుగు నెలల్లో రెండు ఫ్లైఓవర్ల నిర్మాణ పనులు ప్రారంభమయ్యేలా చూస్తామన్నారు. భూసేకరణ చేయకుండా ఉన్న స్థలంలోనే ఏ విధంగా నిర్మించాలో త్వరలో నిర్ణయిస్తామన్నారు. రెండు ఫ్లైఓవర్ల మంజూరుకు సహకరించిన కేంద్ర మంత్రి నితిన్ గడ్కరికి కృతజ్ఞతలు తెలిపారు. వన్ టైం డెవలప్ మెంట్ స్కీం కింద ఈ ఫ్లైఓవర్ల నిర్మాణానికి నితిన్ గడ్కరి అనుమతించారన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ రాష్ట్ర నేత దుక్కిపాటి శశిభూషణ్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ అడపా బాబ్జి, పార్టీ జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యుడు మండలి హనుమంతరావు, పట్టణ అధ్యక్షుడు గొర్ల శ్రీను, ఎన్టీఆర్ స్టేడియం కమిటీ ఉపాధ్యక్షుడు పాలేటి చంటి, గుడివాడ ఏరియా ప్రభుత్వాసుపత్రి అభివృద్ధి సంఘం చైర్మన్ ఎంవీ నారాయణరెడ్డి, మాదాసు వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## దళిత సంఘాల ఆధ్వర్యంలో బ్లాక్ డే

విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి:కేంద్రంలోని మనువాద మతోన్మాద బిజెపి మోడీ ప్రభుత్వం దుర్మార్గంగా అమలు చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ బ్లాక్ డే కి మద్దతుగా దళిత ప్రజా సంఘాలు ఆధ్వర్యంలో విజయవాడ లోని యంఆర్ పియస్ కార్యాలయం వద్ద కెవీపియస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంద్ర మాల్యాద్రి అధ్యక్షతన నిరసన జరిగింది. ఈ సందర్భంగా కెవీపియస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంద్ర మాల్యాద్రి, యంఆర్ పియస్ రాష్ట్ర అధ్యక్షుడు పేరుపోగు వెంకటేశ్వరరావు, పిడియస్ యు రాష్ట్ర అధ్యక్షుడు రామకృష్ణ, దళిత నాయకులు ప్రభు , జాషువా, అన్వేష్, నరేష్ తదితరులు మాట్లాడుతూ రైతాంగాన్ని, కార్మిక వర్గాన్ని కార్పొరేట్ సంస్థలకు తాకట్టు పెడుతూ తెచ్చిన మూడు వ్యవసాయ నల్ల చట్టాలను మరియు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ రంగ సంస్థలు కార్పొరేట్ శక్తులకు అమ్మటం సిగ్గు చేటు అన్నారు. కరోనా మహమ్మారి వైరస్ వల్ల ఇబ్బందులు పడుతున్న పేదలను ఆదుకునేందుకు ప్రత్యేక పథకం పెట్టాలని, కేరళ తరహాలో ప్రతి కుటుంబానికి 7500/ రూపాయలు, మరియు 16 రకాల నిత్యావసర వస్తువులు పంపిణీ చెయ్యాలని కోరారు. ఉపాధి హామీ పథకం పనులు పట్టణ ప్రాంతాల్లో కూడా కల్పించాలని, 200 రోజులు పనులు కల్పించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం రాజ్యాంగ పరంగా ఉన్న పథకాలు రద్దు చేసి జనరల్ పథకాలకు సబ్ ప్లాన్ నిధులు ఖర్చు చెయ్యడం దుర్మార్గమైన చర్య అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ ఐక్యపోరాటాలు చెయ్యాలన్నారు....

## తగిన జాగ్రత్తలు తీసుకుందాం - కరోనా వైరస్ మన ఇంటి దరిచేరకుండా చేద్దాం

దేశ వ్యాప్తంగా అనేక రాష్ట్రాలు లాక్డౌన్ లేదా కర్ఫ్యూ అమలు చేస్తుండడంతో కోవిడ్-19 కేసుల సంఖ్య గత వారం రోజులుగా తగ్గుతూ వస్తోంది. మన రాష్ట్రంలో కూడా వైరస్ వ్యాప్తిని నిరోధించేందుకు కర్ఫ్యూ అమలు చేస్తున్నారు. ప్రజలకు అవసరమైన నిత్యావసరాలను తెచ్చుకోవడానికి, ఇతర కార్యకలాపాల కోసం ఉదయం నుంచి మధ్యాహ్నం 12వరకు సడలింపులు ఇచ్చారు. అయితే వైరస్ వ్యాప్తిని అరికట్టాలంటే అత్యవసరమైతే తప్ప బయటకు రాకూడదు. ఒకవేళ కూరగాయాలకు గానీ, కిరాణా షాపులు, మెడికల్ షాపులు, ఆఫీసు లకు గానీ, ఇతర పనుల కోసం బయటకు రావాలి అనుకునేవారు నిర్లక్ష్యంగా ఉండకుండా తగిన జాగ్రత్తలు తీసుకుని బయటకు రావాలి. ఇంటి నుంచి బయటకు వెళ్లి.. పని ముగించుకుని తిరిగి వచ్చాక ఎలాంటి జాగ్రత్తలు తీసుకో వాలో తెలుసుకోవాల్సిన అవసరం ఉంది.

బయటి పనులకు వెళ్లేందుకు ప్రణాళిక తయారు చేసుకోండిలి

మీరు అవసరమైన పనుల కోసం బయట తిరగవలసిన సందర్భాలను వీలైనంత వరకు తగ్గించుకోండి

అత్యవసర సందర్భాల్లో బయటకు వెళ్ళాల్సి వచ్చినట్టయితే ఇతరులకు మీకు మధ్య కనీసం ఆరు అడుగుల దూరం ఉండేట్లు చూసుకోండి

షాపింగ్ చేసేటప్పుడు బండ్లు లేదా బుట్టలకు ఉనహ్యాండిల్స్ తుడవడం చేయకండి

వీలైనంత వరకూ చేతికి గ్లౌజులు వేసుకోండి.. ముఖానికి మాస్కు ధరించండి.

మీరు బయటికి వచ్చినప్పుడు తరచూ శానిటైజర్ తో చేతులు శుభ్రం చేసుకోండి. మీ ముఖాని తాకకుండా జాగ్రత్తగా ఉండండి

బయట నుండి మీరు ఇంటికి తిరిగి వచ్చాక మీ చేతులను సబ్బు మరియు నీటితో కనీసం 20 సెకన్ల పాటు శుభ్రం చేసుకోండి

మీరు బయటకు తీసుకెళ్లిన బాక్సులను మరియు ప్యాక్ చేసిన ఆహారాలను ఒక ప్రత్యేక గదిలో ఉంచి శానిటైజ్ చేయండి.

మీరు బయట నుండి తీసుకు వచ్చిన ఉత్పత్తులను, వస్తువులను వంటగదిలో ఉంచే ముందు వాటిని బాగా కడగాలి. ఒకవేళ నీటితో కడగలేనివి అయితే వాటిని ఎవరూ తాకని ప్రదేశంలో ఉంచండి.

వైరస్ రహితం చేసుకోవడం

మీరు బయటి నుంచి వచ్చిన తర్వాత తాకిన ప్రతిదానిఅనగా డోర్ నాబ్స్ , లైట్ స్విచ్చు, తాళం చెవిలు, ఫోన్, కీబోర్డులు, రిమోట్లు మొదలైనవి శానిటైజ్ చేయండి.

పర్యావరణ పరిరక్షణ సంస్థ (%జుూూ%) ఆమోదించిన క్రిమిసంహారక మందులనే వాడండి

మీకు ఇతర ప్రదేశాల నుంచి వచ్చిన వస్తువుల డెలివరీ విషయంలోలి

ప్రస్తుతం అందరూ ఆన్ లైన్ విధానానిఉపయోగిస్తూ ఉంటారు. ఈ సమయంలో మీకు ఏదైనా ఆన్లైన్ లో పార్సిల్ వచ్చిన వస్తువులను ఇంటి గుమ్మంలో లేదా మీ కాంప్లెక్స్ ప్రాంతంలోనే ఉంచమని సంబంధిత వ్యక్తులను అడగండి.

సాధ్యమైనంత వరకు ఇలాంటి లావాదేవీలనీఆన్లైన్లో చెల్లించేలా జాగ్రత్త పడండి

డబ్బులు చెల్లించాల్సి ఉంటే.. వారు మీ దగ్గరకు రావాల్సివచ్చినపుడు వారిని మీ ఇంటి తలుపులకు ఆరు అడుగుల దూరంలో ఉంచండి.

ఒకవేళ మీకు ఉత్తరాలు, ఇతర పార్సిల్స్ ఏవైనా వస్తే వాటిని తీసుకునతర్వాత మీ చేతులును శుభ్రముగా కడుక్కోండి.

మన ఇంటికి అతిథులు వచ్చిన సందర్భాల్లో

ప్రస్తుత పరిస్థితుల్లో మీరు అతిథులను ఇంటికి పిలవకపోవడమే మంచిది.

ఒకవేళ బంధువులు, స్నేహితులు ఎవరైనా వచ్చినా.. వారు మీ ఇంట్లోనే ఉండాల్సిన అవసరం ఉంటే, వీలైనంత వరకు ఒకే రూమ్ లో ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలి.

మీరు, మీ ఇంటికి వచ్చిన వారు ఒకే రూంలో ఉండాల్సిన పరిస్థితి ఉండే కనీసం ఆరు అడుగుల దూరం ఉండేలా చూసుకోండి

లివీ ఇంట్లో ఎవరైనా అనారోగ్యానికి గురైతేలి

మొదట మీ కుటుంబ వైద్యుడిని సంప్రదించండి

అనారోగ్యానికి గురైనవారు వాడిన వస్తువులను, ఆ వ్యక్తిని ప్రత్యేక విశ్రాంతి గదిలోకి మార్చండి

ప్రతిరోజూ వారు తరచుగా తాకిన వస్తువుల ఉపరితలాలను శానిటైజ్ చేయండి

వివిధ వస్తువులను వారితో పంచుకోవడం మానుకోండి

వాషింగ్ మెషిన్ కడిగి శుభ్రం చేసిటప్పుడు చేతికి గ్లౌజులు ధరించండి

మీ చేతులను తరచుగా శుభ్రం చేసుకోవడం మంచిది

అనారోగ్యానికి గురైనవారు ఫేస్ మాస్క్ ధరించడం తప్పనిసరి చేయండి.

ఆహారం విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు

రెడీమేడ్ ఫుడ్స్, పండ్లు, కూరగాయలు, రొట్టెలు, పాస్తా, కూరగాయలు, పండ్లు అవసరమైన మేరకు నిలువ చేసుకోవాలి.

బయటి నుంచి తెచ్చుకున కూరగాయాలు, ఇతర ఆహార పదార్థాలనునీటితో శుభ్రంగా కడుక్కోవాలి.

పైన చెప్పిన విషయాలను ప్రతి ఒక్కరూ తప్పక పాటించినట్టయితే మనతోపాటు మన ఇంట్లో వారు కూడా వైరస్ నుండి సురక్షితంగా ఉంటారు. తద్వారా కోవిడ్ వైరస్ వ్యాప్తిని అరికట్టినవారం అవుతాము. కాబట్టి తగిన జాగ్రత్తలు తీసుకుందాం.. వైరస్ బారినపడకుండా ఉందాం..

**డాక్టర్ అర్జా శ్రీకాంత్**
**కోవిడ్-19 స్టేట్ నోడల్ ఆఫీసర్**
**కమాండ్ కంట్రోల్**

## తాత పేరుతో మనవడు సేవా కార్యక్రమాలు

**కరోనా సమయంలో పేదల ఆకలి తీరుస్తున్న ఇమామ్**





కారంపూడి, మే 26, ప్రజాపాలన ప్రతినిధి: పేద ప్రజలకు సాయం చేసినపుడే మనసు సంతృప్తి ఇస్తుందన్న భావన ఆ యువకుడిది. తాత బాటలో తను కూడా పేద వర్గాలకు సహాయం చేద్దామన్న ఆలోచనా ఆయనలో కలిగింది. కరోనా సమయంలో పనులు లేక తినడానికి తిండి లేక అన్నమో రామచంద్రా అంటూ అలమటిస్తున్న పేద వర్గాలను ఆదుకోవాలన్న ఆలోచనతో సేవ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. కారంపూడి జెడ్పీటీసీ అభ్యర్థి కీర్తిశేషులు షేక్ ఇమామ్ సాహెబ్ (అంతరాల సాహెబ్)మనవడు షేక్ ఇమామ్ తాత మీద ఉన్న ప్రేమతో కుటుంబ సభ్యుల ప్రోత్సాహంతో గత ఐదు రోజుల నుండి నిరుపేదలు, వృద్ధులకు ఆహార పొట్లాలను పంపిణీ చేస్తున్నారు. దీంతో కరోనా సమయంలో పేద ప్రజల ఆకలి తీర్చి చిన్న వయసులోనే పెద్ద మనసును చాటుకున్నాడు ఇమామ్. ఇటీవల కరోనా సమయంలో కనబడని కరోనాతో పోరాడే పంచాయితీ పారిశుధ్య కార్మికులకు నిత్యావసర సరుకులు,కూరగాయలు అందించారు. పేద వర్గాల కోసం సేవ కార్యక్రమాలు చేపడుతున్న షేక్ ఇమామ్ మరియు అతని కుటుంబ సభ్యులను వైసిపి నాయకులు,కారంపూడి ప్రజలు అభినందిస్తున్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు

వీరులపాడు, మే 26, ప్రజాపాలన ప్రతినిధి: వీరులపాడు మరియు కంచికచర్ల తహసిల్దార్ కార్యాలయాలలో ముఖ్య మంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన చెక్కులను శాసన సభ్యుడు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు లబ్ధిదారులకు బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేదలకు మె రుగైన వైద్యం భారం కాకూడదనే సదుద్దేశ్యంతోనే ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ముఖ్య మంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక సాయం అందించి ఆదుకుంటున్నారని తెలిపారు ,వైద్యరంగంలో ముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డి విప్లవాత్మక మార్పులకు నాంది పలుకుతున్నారని ,దివంగత ముఖ్యమంత్రి డా క్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి నిరు పేదలకు కార్పొరేట్ వైద్యం అందించాలనే లక్ష్యంతో ఆరోగ్యశ్రీ పథకాన్ని ప్రవేశపెట్టి సమర్థవంతంగా అమలు చేస్తే ,ఆ తరు వాత వచ్చిన ప్రభుత్వాలు ఆరోగ్యశ్రీని నిర్వీర్యం చేసి నిరుపేదలకు నాణ్యమైన వైద్యాన్ని అందని ద్రాక్షలా మార్చాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆరోగ్యశ్రీకి పూర్వ వైభవం రెండు వేల పైగా జబ్బులకు వర్తించేలా ఆ రోగ్యశ్రీ పథకంలో సమూల మార్పులకు శ్రీకారం చు ట్టారని ,ముఖ్యంగా వైద్యం ఖర్చు వెయ్యి దాటితే ప థకం వర్తింపు చేయడంతో పాటు ,ప్రపంచాన్ని కబళి స్తున్న కరోనా చికిత్సను కూడా ఆరోగ్య శ్రీ లో చేర్చి ,పే దలకు మెరుగైన వైద్యం అందిస్తున్నారని ,అదేవి ధం గా నేడు బ్లాక్ ఫంగస్ ను కూడా ఆరోగ్య శ్రీ లో చేర్చి ప్రజలకు ప్రభుత్వం అండగా ఉంటుందని ముఖ్య మంత్రి వైయస్ జగన్ పరిపాలన స్పష్టం చేస్తుందన్నా రుఅదేవిధంగా వీరులపాడు మండల పరిధిలో 15 మంది లబ్ధిదారులకు రూ.4,90,000 లు, కంచికచర్ల మండల పరిధిలో 32 మంది లబ్ధిదారులకు రూ.8, 90,730 ల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందజేసినట్టు తెలిపారు ..ఈ కార్యక్రమంలో అధికా రులు ,వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొ న్నారు



## నూతన వ్యవసాయ చట్టాలతో అన్నదాతలకే కాదు.. అందరికీ ముప్పే

**రాష్ట్ర రైతు సంఘాల సమన్వయ సమితి నేత ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావు**




గన్నవరం, మే26(ప్రజాపాలన ప్రతినిధి):అఖిల భారత కిసాన్ సంఘర్ష్ కోఆర్డినేషన్ కమిటీ (%ూ×ఖూజజ%), సంయుక్త కిసాన్ మోర్చా , ఆంధ్రప్రదేశ్ రైతు సంఘాల సమన్వయ సమితి పిలుపు మేరకు కేంద్ర ప్రభుత్వం రైతులకు వ్యతిరేకంగా తెచ్చిన 3 వ్యవసాయ నల్ల చట్టాలను రద్దు చేయాలని ఢిల్లీలో రైతాంగం చేస్తున్న పోరాటం నేటితో ఆరు నెలలు పూర్తయిన సందర్భంగా వారికి మద్దతుగా ఈరోజు కృష్ణాజిల్లా బాపులపాడు మండలం రంగన్న గూడెం గ్రామంలో స్థానిక రైతు సంఘాల సమన్వయ సమితి నాయకులతో కలిసి సాగు నీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు, రాష్ట్ర రైతు సంఘాల సమన్వయ సమితి కార్యవర్గ సభ్యులు ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావు నల్లజెండాలతో, ప్లే కార్డులతో ప్రదర్శన నిర్వహించి బ్లాక్ డే ద్వారా నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా ఇదే విషయమై ఈరోజు సాయంత్రం ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావు పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ స్వేచ్ఛా వాణిజ్యం ముసుగులో మార్కెట్ కమిటీలను రద్దు చేసి,భారత ఆహార సంస్థ ను నిర్వీర్యం చేసి, ప్రైవేటు ట్రేడర్ లను ప్రోత్సహించి, అదాని , అంబానీ లాంటి ప్రైవేటు సంస్థల ప్రయోజనం కోసమే కేంద్ర ప్రభుత్వం మూడు వ్యవసాయ చట్టాలను తీసుకు వచ్చిందని అని అన్నారు. ఈ చట్టాల వలన రిలయన్స్, రిటైల్, వాల్ మార్ట్, ఆదాని ఫార్చ్యూన్, డి మార్ట్, మెట్రో, మోర్ మున్నగు కార్పొరేట్ సంస్థలు వ్యవసాయ ఉత్పత్తులను పరిమితి లేకుండా రైతుల దగ్గర నుంచి తక్కువ ధరలకు కొనుగోలు చేసి కృత్రిమకొరతను సృష్టించి, డిమాండ్ వున్నప్పుడు 150 శాతం అధిక ధరకు విక్రయించడం వల్ల సమాజంలోని అన్నదాతలకే కాదు మధ్యతరగతి, పేద ప్రజలకు, ఉద్యోగస్తులకు ముప్పు ఏర్పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం ఇప్పటికైనా కళ్లు తెరిచి దేశంలోనే 90 శాతం మంది రైతుల అభిప్రాయం మేరకు మూడు రైతు వ్యతిరేక చట్టాలను రద్దు చేసి, విద్యుత్ చట్ట సవరణ బిల్లు2020 ని ఉపసంహరించి అన్ని పంటలకు మద్దతు ధరల గ్యారెంటీ చట్టాన్ని చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అట్లాగే ప్రస్తుత కరోనా విజృంభణ నేపథ్యంలో 18 సంవత్సరాలు పైబడిన వారందరికీ ఉచిత, సార్వత్రిక టీకా అందించాలని, కుటుంబానికి నెలకు 10 కేజీలు ఆహార ధాన్యాలు, ఇతర నిత్యావసరాలు కిట్ రూపంలో అందజేయాలని , అడిగిన వారందరికీ ఉపాధి కల్పించి రోజుకు 600 రూపాయలు కూలి ఇవ్వాలని, కౌలు రైతులందరికి రైతు భరోసా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక రైతు సంఘాల సమన్వయ సమితి నేతలు కసుకుర్తి అర్జునరావు, పుసులూరి లక్ష్మీనారాయణ, మొవ్వ తాతారావు, పుసులూరు గాంధీ తదితరులు పాల్గొన్నారు.

## పలు అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించిన ఎమ్మెల్యే అంబటి రాంబాబు

రాజుపాలెం,మే 26, ప్రజాపాలన ప్రతినిధి: అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించి పనులను మరింత వేగవంతం చేయాలని సూచించారు. ముఖ్యంగా %ంఏజూఎ% సెంటర్,అనుపాలెం సొసైటీ బిల్డింగ్ మరియు ముత్యాలమ్మగుడికి వెళ్లే సీసీ రోడ్ కి ఇరువైపులా డ్రైన్స్ నిర్మాణం చేపట్టాలని సర్పంచ్ సానికొమ్ము. వెంకటసుబ్బమ్మ శ్రీనివాసరెడ్డి,నాయకులను కోరారు,అదేవిధంగా గ్రామస్తులు,నాయకులతో మాట్లాడి %ంఏజూఎ% అభివృద్ధి జరిగే విధంగా చూడాలని నాయకులను ఆదేశించారు. సచివాలయం,హెల్త్ సెంటర్,%=దీఖ%.లను సందర్శించి పనులను పరిశీలించారు. %ఎశ్రీఖ%గారి వెంట మండల కన్వీనర్ వేపూరి. శ్రీనివాసరావు,బాసు. లింగారెడ్డి,తోట. మోహంరావు,%ఓజ్ఎ% మెంబెర్ దొంతిరెడ్డి. సునితశ్రీనివాస రెడ్డి,మర్రి. సుబ్బారెడ్డి, తోట. లక్ష్మీనారాయణ, సర్పంచ్ సానికొమ్ము. వెంకటసుబ్బమ్మ శ్రీనివాసరెడ్డి,%వఞ% సర్పంచులు బండికోటినాగిరెడ్డి,ఎక్కంటి. రమణారెడ్డి, రాజుపాలెం సర్పంచ్ పులిబండ్ల. అశోక్ అంచులవారిపాలెం సర్పంచ్%ూ%. రామాంజనేయులు, రాయ. చంద్రశేఖరరెడ్డి,%ూ%. బాలసైదులు %ఎజ్ఎ% మెంబర్లు తోట. ఉదయ్,%ఎ%. నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.






## చిరంజీవి ఉచిత ఆక్సిజన్ బ్యాంకు ప్రారంభం

సత్తనపల్లి, మే 26, ప్రజాపాలన ప్రతినిధి: ఉచిత ఆక్సిజన్ బ్యాంకు గుంటూరు జిల్లా చిరంజీవి యువత ఆధ్వర్యంలో కాజా గ్రామంలోని కంకణాల శంకర్ స్వగృహం నందు ప్రారంభించిటం జరిగింది. ఈ ఆక్సిజన్ సిలిండర్ అవసరం ఐనా వారు ఒక రూపాయి కూడా చెల్లించకుండా పేషెంట్ యొక్క ఆధార్ కార్డు, కోవిడ్ టెస్ట్ రిపోర్ట్, డాక్టర్ ఇచ్చిన పత్రం తీసుకోని ఇంచార్జ్ లుగా నియమించినటువంటి మీ నియోజకవర్గ ఇంచార్జ్ లకు అందిస్తే మీకు ఆక్సిజన్ సిలిండర్ అందిస్తారు...

లిసత్తెనపల్లి నియోజకవర్గ పరిధిలో ఉచిత ఆక్సిజన్ సిలిండర్ అవసరమైన వారు సంప్రదించవాల్సిన ఇంచార్జ్ నంబర్స్.

1)సోమిశెట్టి సుబ్రహ్మణ్యం -9885016806
2)నడింపల్లి కిషోర్ కుమార్ -9866350389
3)వల్లూరి అనీల్ కుమార్ -9000627081

## 50% శాతం సబ్సిడీతో పచ్చిరొట్ట ఎరువులు

### వ్యవసాయ శాఖ అధికారి కృష్ణయ్య



బెల్లంకొండ,మే 26, ప్రజాపాలన ప్రతినిధి: మండలం లోని అన్నీ గ్రామాలలో రైతు భరోసా కేంద్రంలో పచ్చిరొట్ట ఎరువులు విత్తనాలు 50% సబ్సిడీ తో కావలసిన రైతులు గ్రామాల్లోని రైతు భరోసా కేంద్రలకు సెల్ ఫోన్ తో వెళ్లి పేర్లు నమోదు చేసుకోవాల్సిందిగా వ్యవసాయ శాఖ అధికారి కృష్ణయ్య తెలియజేశారు. జీలుగలు, పిల్లిపెసరలు కావలసిన రైతులు ముందుగానే రైతుల ఆధార్,పాసుబుక్, ఫోన్, డబ్బులు తీసుకొని వచ్చి రైతు భరోసా కేంద్రంలో నమోదు చేయించుకోవలసిందిగా తెలియజేశారు. ఎకరాకు పచ్చిరొట్ట విత్తనాలు రాయితీ వివరాలు: జీలుగ,10 కేజీలు రూ. 580/- లు. రాయతీ రూ. 290/-లు. 2 , పిల్లిపెసర 8 కేజీలు రూ. 680/- లు.రాయతీ రూ. 340/-లు. 3.జనము 10 కేజీలు 750 రాయితీ 375 ఆ గ్రామ వ్యవసాయశాఖ సిబ్బంది కోవిడ్ నిబంధనలు పాటించి సామాజిక దూరం పాటిస్తూ.. అందరు మాస్క్ పెట్టుకొని రావలసిందిగా కృష్ణయ్య తెలియజేశారు. అదేవిధంగా ఖరీఫ్ 2020 సంవత్సరానికి సంబంధించి డాక్టర్ వైఎస్ఆర్ ఉచిత పంట బీమా అర్హుల ఖాతాల్లోకి నగదును ముఖ్యమంత్రి వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి మండలంలోని 324 మంది రైతులు కు 20 లక్షలు జమ చేయడం జరిగింది. మొదటి విడత అర్హుల జాబితాను రెవెన్యూ గ్రామాల వారిగా రైతు భరోసా కేంద్రం లో ప్రదర్శించడం జరుగుతుందని, రెండో విడత జాబితా ఆర్బిజిఎస్ వారి పరిశీలన తర్వాత వస్తుందని రైతులు గమనించాలని తెలియజేశారు.

## లే అవుట్లను పరిశీలించిన ఆర్ డి ఓ. భాస్కర్ రెడ్డి



బెల్లంకొండ,మే 26, ప్రజాపాలన ప్రతినిధి: మండలంలోని బెల్లంకొండ, వన్నాయపాలెం, చంద్రాజుపాలెం, మాచాయపాలెం గ్రామాలలో గుంటూరు ఆర్డీవో భాస్కర్ రెడ్డి పర్యటించారు. ఆయా గ్రామాలలో అందరికీ ఇళ్లు పథకంలో భాగంగా పలు లేఅవుట్లను పరి టీవీశీలించారు త్వరగాతిన లేఅవుట్లలో గృహాలు నిర్మించే విధంగా చర్యలు చేపట్టాలని వారు అధికారులను ఆదేశించారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చన్నపురెడ్డి పద్మా వెంకటేశ్వర రెడ్డి, తహశీల్ధార్ మస్తాన్, వీఆర్వోలు పాల్గొన్నారు.

## చికెన్ , గుడ్లు అధిక ధరలకు విక్రయిస్తున్నారని ఫిర్యాదు

పొన్నూరు, మే 26, ప్రజాపాలన ప్రతినిధి: ప్రభుత్వం తెలిపిన ధరలు కాకుండా అధిక ధరలకు చికెన్ గుడ్లు విక్రయిస్తున్నారని పలువురు బుధవారం అధికారులకు ఫిర్యాదు చేశారు. కోవిడ్ లాక్ డౌన్ కారణంగా డిమాండ్ ను దృష్టిలో పెట్టుకొని ప్రజల వద్ద నుంచి అధిక మొత్తాన్ని వసూలు చేస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో,మునిసిపాలిటీ కార్యాలయంలో వినతి పత్రం అందించారు. అధిక ధరలు విక్రయిస్తుంమ వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. షేక్.జానీ షైదా ,అస్మతుల్లా పాల్గొన్నారు.



# ఆధార్ కేంద్రం వద్ద బారులు తీరిన ప్రజలు



బెల్లంకొండ:మే 26, ప్రజాపాలన ప్రతినిధి: మండల కేంద్రంలోని చైతన్య గ్రామీణ గోదావరి బ్యాంకు నందు ఫోన్ కు ఆధార్ లింకు చేసేందుకు రెండు మండలాల ప్రజలు నిత్యం వందల మంది వస్తున్నారు వివరాల్లోకి వెళితే ప్రభుత్వ సంక్షేమ పథకాలు అన్నింటికీ ఆధార్ కార్డును ప్రామాణికంగా తీసుకోవడంతోపాటు ఆధార్ కు ఫోన్ లింక్ తప్పనిసరి చేసింది దీంతో ఆధార్ కార్డు నెంబర్కు ఫోన్ నెంబర్ లింక్ చేయించుకోవడంతో పాటు ఆధార్ లో అడ్రస్ మార్పులు చేర్పుల కొరకు కు కార్డుదారులు కొంతమంది ఆధార్ కేంద్రం వద్ద పడిగాపులు కాస్తున్నారు 45 సంవత్సరాలు నిండిన కొన్ని సామాజిక వర్గాలకు వైయస్సార్ చేయూత దరఖాస్తు దారుల పథకంలో లో లో ఫోన్ నెంబర్ తో పాటు ఆధార్ లో మార్పులు చేతులు కార్డుదారులు బుధవారం ఉదయం మండలంలోని శ్రీ చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంక్ నందు వందల సంఖ్యలో బారులు తీశారు గత కొద్ది రోజులుగా ఆధార్ కేంద్రం వద్ద ఇదే పరిస్థితి తలెత్తుతుంది ఈ ఆధార్ కేంద్రంలో రోజుకి 30 నుండి 40 మంది కి మించి మార్పులు చేర్పులు చేసేందుకు వీలు లేకపోవటంతో ఎవరికి వారు తమ పని ముగించుకునేందుకు ఆధార్ కేంద్రాల వద్ద భౌతిక దూరం మరిచి అతి తక్కువ మంది మాస్క్ ధరించి గుమికుడుతున్నారు బెల్లంకొండ ఆధార్ సెంటర్ నందు బెల్లంకొండ సచివాలయ వాలంటీర్స్ ఆధార్ కు ఫోన్ నెంబర్ కు వచ్చిన ప్రజల నుండి అప్లికేషన్లు తీసుకుని వరుస సంఖ్యలో ప్రజలను ఆధార్ సెంటర్ లోపలకి పంపిస్తున్నారు బ్యాంకు వారు మాట్లాడుతూ కరోనా వైరస్ విజృంభిస్తున్న తరుణంలో ఆధార్ కు ఫోన్ లింక్ కు వచ్చిన ప్రజలు భౌతిక దూరం పాటించి ముఖానికి మాస్క్ ధరించి లింక్ చేయించుకోవాల్సిందిగా వారు కోరారు రెండు రోజుల్లో ప్రతి ఒక్కరికి ఫోన్ కి ఆధార్ లింక్ చేయడం జరుగుతుందని వారు తెలిపారు

# కరోనా నిబంధనలు పాటించని దుకాణదారులు



బెల్లంకొండ,మే 26, ప్రజాపాలన ప్రతినిధి: మండల కేంద్రంలోని వివిధ దుకాణాల దగ్గర అమ్మకం దారులు కరోనా నిబంధనలను తుంగలో తొక్కి స్తున్నారు పోలీస్ శాఖ వారు ఎంత కష్టపడుతున్నా ఎన్ని సూచనలు ఇస్తున్న అవి ఏవి తమకు పట్టనట్టు వ్యవహరిస్తున్నారు ఈ దుకాణాదారులు టీ కొట్టు దారులు పోలీస్ శాఖ వారు ప్రతి దుకాణ దారులకు కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది కొనుగోలుదారులు వచ్చినప్పుడు భౌతిక దూరం ఉండేటట్లు మనిషికి మనిషి మీటర్ దూరం ఉండేటట్లు ఆ మనిషి రింగులో ఉండేటట్లు ఆ దుకాణదారులు రింగులు ఏర్పాటు చేసే విధంగా చర్యలు చేపట్టాలన్నారు మొఖానికి మాస్క్ ఉంటేనే అమ్మకం జరపాలన్నారు కరోనా తో ఒకవైపు పిట్టల్లా రాలుతున్నరు కానీ నిర్లక్ష్యం ఏమాత్రం విడడం లేదు ఆంక్షలు లెక్కచేయకుండా వైరస్ వ్యాప్తికి కారకులౌతున్నారు కరోనా నిబంధనలు పట్టించుకోకుండా కోవిడ్ నిబంధనలన్ని పాతర వేస్తున్నారు వీరువారు నిబంధనలను పాటించడం లేదు గుంపులు గుంపులుగా వచ్చి దుకాణాలలో భౌతిక దూరం పాటించకుండా ముఖానికి మాస్క్ లేకుండా కొనుగోలు చేస్తున్నారు ఇప్పటికే జిల్లాలో ప్రతి రోజు 1000 నుండి 2000 పాజిటివ్ కేసులు నమోదవుతున్నాయి అయినా జనం బాధ్యతగా వ్యవహరించడం లేదు కరోనా నిబంధనలు ఖాతరు చేయడం లేదు ఇకనైనా ప్రతి దుకాణదారుడు తన దుకాణాల ముందు రింగులు ఏర్పాటు చేసుకుని భౌతిక దూరం పాటించే విధంగా ముఖానికి మాస్క్ ఉంటేనే అమ్మకాలు జరపాలని వివిధ గ్రామాల ప్రజలు కోరుతున్నారు పరిస్థితి ఇలాగే కొనసాగితే భారీ మూల్యం చెల్లించక తప్పదు అంటున్నారు ఇకనైనా సంబంధిత శాఖ అధికారులు ఇలాంటి దుకాణాలపై చర్యలు తీసుకోవాలని గ్రామాల ప్రజలు కోరుతున్నారు

## రైతులకు మద్దతుగా నిరసన



పెనుగంచిప్రోలుమే 26, ప్రజాపాలన ప్రతినిధి: పెనుగంచిప్రోలు గ్రామంలోని సినిమా హాల్ సెంటర్ నందు దారా నాగే శ్వరరావు అధ్యక్షతన నల్ల జెండాలను ఎగురవేసి రై తులకు మద్దతుగా నిరసన తెలిపారు, ఈ కార్యక్రమం ను ఉద్దేశించి మాట్లాడుతూ ఢిల్లీలో రైతులకు గిట్టుబా టు ధర కల్పించాలని విద్యుత్ మీటర్ ల చట్టం రద్దు చేయాలని, కోరారు ఈ కార్యక్రమంలో,గురవయ్య, దానమ్మ, జరపల బాలు నాయక్ పాల్గొన్నారు.

## ఆలయానికే పరిమితమైన బ్రహ్మోత్సవాలు



పొన్నూరు, మే 26, ప్రజాపాలన ప్రతినిధి: విస్వ విఖ్యాతి గాంచిన పొన్నూరు తిరునాళ్ళ కరోనా మహమ్మారికి దూరమైపోయింది. పొన్నూరు లోని శ్రీ సాక్షిభావనారాయణ స్వామి వారి బ్రహ్మోత్సవాలలో భాగంగా స్వామివారి రథోత్సవం పొన్నూరు తిరునాళ్ళ గా ప్రసిద్ధి గాంచింది. కరోనా వల్ల ప్రభుత్వ ఉత్తర్వులు ననుసరించి రథోత్సవం పూర్తిగా నిలిచిపోయింది. స్వామివారి బ్రహ్మో త్సవాలు ఈ నెల 18న మొదలయ్యాయి. అందులో భాగంగా 24,25వ తేదీలలో జరిగిన పొన్నమాను ఉత్సవం,స్వామి వారి కళ్యాణం ప్రధానమైనవి. 26న పొన్నూరు తిరునాళ్ళ పేరుతో రథోత్సవం జరగాల్సి ఉండగా ఈ ఏడాది నిలిచిపోయింది. దీనితో ప్రజలు భక్తులు నిరుత్సాహానికి గురయ్యారు. బుధవారం రాత్రి స్వామి వారి కల్యాణోత్సవం ఎమ్మెల్యే కిలారి వెంకటరోశయ్య దంపతులు చేతుల మీదుగా జరిగాయి. ఆగమ శాస్త్రం ప్రకారం స్వామి వారి పూజాది కార్యక్రమాలు యధావిధిగా జరిగినప్పటికీ భక్తులు లేనిలోటు తీరని కోర్కె గా మిగిలిపోయింది.

## మానవత్వం చాటుకున్న ఎస్సై గరికపాటి రామకృష్ణ

పెనుగంచిప్రోలుమే 26, ప్రజాపాలన ప్రతినిధి: పెనుగంచిప్రోలు గ్రామంలోని శ్రీ కాకాని వెంకటరత్నం జిల్లా పరిషత్ బా లుర ఉన్నత పాఠశాలలో శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానం వారు మరియు దాతల సహకారంతో ఏ ర్పాటుచేసిన ఐ సొల్యూషన్ కేంద్రాన్ని ప్రారంభించిన జగ్గయ్యపేట శాసనసభ్యులు మరి ప్రభుత్వం సామినేని ఉదయభాను, గ్రామ సర్పంచ్ వేల్పుల పద్మ కు మారి, ఈ సందర్భంగా ఈ ఐ సొల్యూషన్ కు పెనుగంచిప్రోలు ఎస్సై గరికపాటి రామకృష్ణ సేవా దృక్ప థంతో పది వేల రూపాయల నగదు, ఒక కింటా బియ్యాన్ని జగ్గయ్యపేట శాసనసభ్యులు మరియు ప్ర భుత్వ సామినేని ఉదయభాను, గ్రామ సర్పంచ్ వేల్పు ల పద్మ కుమారి లకు అందజేశారు.



## ఆపదలో ఉన్నవారికి ఆపద్బాంధవుడు చిరంజీవి




రాజుపాలెం, మే 26, ప్రజాపాలన ప్రతినిధి: కరోనా మహమ్మారి వ్యాధి వల్ల వ్యాధిగ్రస్తులు అయిన వారికి వైద్య అవసరాలు ముఖ్యమని గ్రహించి ఆక్సిజన్ కొరత వల్ల ఎవరు కూడా ఇబ్బంది పడకూడదని ఉభయ తెలుగు రాష్ట్రాలలో ప్రతి జిల్లాకు చిరంజీవి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆక్సిజన్ బ్యాంక్స్ మాజీకేంద్రమంత్రి పద్మభూషణ్ కొణిదెల. చిరంజీవి గారు ఏర్పాటు చేయడం మంచి శుభపరిణామం. రాష్ట్ర ప్రజలకు ఏ కష్టం వచ్చినా కూడా ఆదుకునే ఆపద్భాందవుడు అని పలు మార్లు రుజువైంది. ఆక్సిజన్ కొరత లేకుండా ఈ సేవలు వినియోగించుకోవాలని కోరుకుంతున్నాము...

## ప్రభుత్వ ఆదేశాలను పట్టించుకోకుండా ఆర్ఎంపీలు



రాజుపాలెం, మే 26, ప్రజాపాలన ప్రతినిధి: కరోనా టెస్టులు నిర్వహిస్తున్నట్లు సమాచారం. రెడ్డిగూడెం గ్రామంలోని ఒక ఆర్ఎంపీ డాక్టర్ కరోనా టెస్ట్ నిర్వహిస్తున్నట్టు సమాచారం, టెస్టుల్లో పాజిటివ్ వస్తే వేల రూపాయలు ప్యాకేజ్ మాట్లాడుకొని వారికి ట్రీట్మెంట్ చేస్తున్నట్లు సమాచారం, ఏదైనా పేషెంట్ కి సీరియస్ అయితే అక్కడి నుండి పెద్ద హాస్పిటల్ కు పంపిస్తున్నట్లు సమాచారం, ఈలోపు ప్రాణాలు ఉంటాయో పోతాయో ఎవరికీ తెలియదు, ప్రభుత్వ ఉన్నతాధికారులు ప్రజలకు అవగాహన కనిపిస్తున్నప్పటికీ ఇలా ఆర్ఎంపీ డాక్టర్ దగ్గరికి వచ్చి ప్రాణాలు పోగొట్టుకున్నట్టు సమాచారం, ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ఇలాంటి ఆర్.ఎం.పి ల మీద తగు చర్యలు తీసుకొని, ప్రజల ప్రాణాలు కాపాడాలని గ్రామస్తులు కోరుతున్నారు, ఈరోజు రెడ్డిగూడెం ఆర్.ఎం.పి హాస్పటల్ నుండి 1:00 సమయంలో 108లో ఒక పేషెంట్ ని తరలించినట్లు గ్రామస్తుల సమాచారం,

## ఢిల్లీ సరిహద్దుల్లో రైతుల ఉద్యమానికి సంఘీభా వం గా బ్లాక్ డే"



చందర్లపాడు, మే 26, ప్రజాపాలన ప్రతినిధి: మండల కేంద్రమైన చందర్లపాడులో బుధవారం ఉదయం ఢిల్లీ సరిహద్దు ల్లో రైతుల విరోచిత ఉద్యమానికి సంఘీభావంగా సిఐ టియు మండల కార్యదర్శి వేల్పుల ఏసోబు ఆధ్వ ర్యంలో "బ్లాక్ డే"కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అప్ర జాస్వామిక పద్ధతిలో ఆమోదించుకున్న 3 రైతు వ్యతి రేక వ్యవసాయ చట్టాలు రద్దు చేయాలని, కనీస మద్ద తు ధర ఎం ఎస్ పి కు చట్టబద్ధత కల్పించాలని, వి ద్యుత్ సవరణ బిల్లును ఉప సంహరించుకోవాలని డిమాండ్ చేశారు. దేశ రాజధాని ఢిల్లీ సరిహద్దుల్లో రై తులు చేస్తున్న ఉద్యమం ప్రారంభమై ఆరు నెలలు కా వస్తోంది. ఈ నేపథ్యంలో తమ డిమాండ్ల పట్ల మోడీ సర్కార్ మొండివైఖరిని నిరసిస్తూ సంయుక్త కిసాన్ మోర్చా మే 26న బ్లాక్ డే నిర్వహించాలని పిలుపుని చ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి ఎస్.కె హస్సాన్, చవడం కృష్ణకుమారి, బోనం శివమ్మ, కె సీతారావమ్మ, ఎస్.కె ఉద్దండ్ సాహెబ్, ఎస్ కె హుస్సేన్ సాహెబ్, సిపిఐ మండల కార్యదర్శి ఎస్.కె కాశీం తదితరులు పాల్గొన్నారు.

## సెంచరీ కొట్టిన వృద్ధుడు మృతి

నందిగామ, మే 26, ప్రజాపాలన ప్రతినిధి: రుద్రవరం గ్రామంలో నంద్రు యోహాను అనే వృద్ధుడు వందసంవత్సరాలు నిండి బుధవారం పరమపదించారు. ఆయన జీవి తంలో ఎన్నో బరువు బాధ్యతలను మోసి సుమా రుగా 100 సంవత్సరాలు జీవితంతో పోరాటం చేశా రు ఆయన భౌతికంగా మన మధ్య లేనప్పటికీ కూడా ఆయన జ్ఞాపకాలు మరి వారి కుటుంబ సభ్యులకు ఎ ప్పుడూ కూడా మదిలో మెదులుతూనే ఉంటాయి కు టుంబసభ్యుల కు ప్రగాఢ సానుభూతిని తెలియప రుస్తూ మీ యువ నాయకుడు అండ్ గ్రూప్.

## పేద కార్మికునికి నిత్యావసరాలు అందజేత



పొన్నూరు, ప్రజాపాలన ప్రతినిధి: అనారోగ్యంతో బాధపడుతున్న పారిశుద్ధ్య కార్మికునికి బుధవారం నిత్యావసరాలు అందజేశారు. ఎన్.ఆర్.ఐ జనరల్ స్టోర్స్ యజమాని చందలూరి వెంకటేశ్వర్లు సరుకులను సమకూర్చగా మున్సిపల్ మేనేజర్ పి సుబ్బారావు చేతులమీదుగా సచివాలయ కార్యదర్శికి అందజేశారు. ఈ కార్యక్రమంలో శానిటరీ సిబ్బంది మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# 30 పడకల ఐసొలేషన్ సెంటర్ ను ప్రారంభించిన ప్రభుత్వ విప్ ఉదయభాను



పెనుగంచిప్రోలు, మే 26, ప్రజాపాలన ప్రతినిధి: పెనుగంచిప్రోలు గ్రామంలో శ్రీ కాకాని వెంకటరత్నం జిల్లా పరిషత్ బా లుర ఉన్నత పాఠశాలలో శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానం వారు, మరియు మండలంలోని దాతల స హకారంతో 30 పడకల ఐసొలేషన్ సెంటర్ ను ప్రారంభించిన జగ్గయ్యపేట శాసన సభ్యులు మరియు ప్రభు త్వ విప్ శ్రీ సామినేని ఉదయభాను, డి.పి.ఓ సాయి బాబు , గ్రామ సర్పంచ్ వేల్పుల పద్మ కుమారి, ఎమ్మా ర్వో షాకీరు నిషా బేగం, ఎంపిడిఓ బి.రాజు, డాక్టర్ అ నిల్ కుమార్, ఈసందర్భంగా శాసనసభ్యులు సా మి నేని ఉదయభాను గారు మాట్లాడుతూ ఇది చాలా మంచి ఆలోచన అని, ఈ ఐ సొల్యూషన్ కరోనా సోకి న వారు అందరూ వినియోగించుకోగలరు అని, దీనికి కావాల్సిన సహాయ సహకారాలు ఏదైనా అందించడా నికి నేను సిద్ధంగా ఉన్నానని ఆయన అన్నారు, వా లంటీర్లు, ఆశా వర్కర్లు ఇంటింటికి ఫీవర్ సర్వే చేయా లని, కచ్చితంగా ఎవరికైనా జ్వరం లేదా కరోనా సిస్ట మ్స్ ఏదైనా ఉంటే కచ్చితంగా కరోనా టెస్ట్ లు చేయించాలని అన్నారు, గ్రామ సర్పంచ్ వేల్పుల.పద్మ కుమా రి మాట్లాడుతూ కరోనా వచ్చిన వారు ఉండటానికి ఇల్లు లేక ఇబ్బంది పడుతున్న విషయాన్ని గమనించి శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానం వారిని మరి యు దాతలను సంప్రదించి గౌరవ శాసనసభ్యులు మ రియు ప్రభుత్వ విప్ శ్రీ సామినేని ఉదయభాను దృష్టి కి తీసుకువెళ్లి ఈ 30 పడకల ఐసొల్యూషన్ సెంటర్లో ఏర్పాటు చేయడం జరిగిందని, దీనికి గ్రామస్తులు మండలంలోని నాయకులు అందరు కూడా సహకరిం చి ఐ సొల్యూషన్ సెంటర్ ను విజయవంతం చేయాల ని ఆమె విలువ్యనిచ్చారు, ఈ వెం పిలుపుమేరకు జగ్గ య్యపేట శాసన సభ్యులు శ్రీ సామినేని ఉ దయభాను వేల్పుల రవికుమార్ పద్మ కుమారి దంపతులు జగ్గ య్యపేట ఐ సొల్యూషన్ కు 50000/- రూపాయల నగదును ఇచ్చారని, ఆ నగదును తిరిగి మళ్ళీ పెను గంచిప్రోలు 30 పడకల ఐ సొల్యూషన్ నాకు తిరిగి ఇస్తున్నాం అని ప్రకటించారు,అదేవిధంగా ఆక్సిజన్ కాన్సర్టటర్ ఇచ్చారు, పెనుగంచిప్రోలు పోలీస్ ఎస్ఐ గరికపాటి రామకృష్ణ 10000/- నగదు, ఒక క్వింటా బియ్యం ని, గ్రామ సీనియర్ నాయకులు దైవదినం 5000/-, నవాబుపేట వాస్తవ్యులు స్వర్గీయ గింజుపల్లి వీరయ్య జ్ఞాపకార్థం వారి కుమారులు గింజుపల్లి శ్రీని వాసరావు,మధు రోజు భోజనం లో ఒక పూట మాం సాహారాన్ని ఇస్తామని ప్రకటించారు,ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను, డి పి ఓ సాయి బాబు, ఎంపీ డీవో బి.రాజు, ఎమ్మార్వో షాకీరు నిషా బేగం,గ్రామ సర్పంచ్ వేల్పుల పద్మ కుమారి, డాక్టర్ అనిల్ కుమా ర్, ఈవోపీఆర్డీ కే వద్మావతి, వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు వేల్పుల రవి కుమార్, వైయస్సార్సీపి పెనుగంచిప్రోలు మండల అధ్యక్షులు వూట్ల. నాగేశ్వ రరావు, గ్రామ పార్టీ అధ్యక్షులు కాకాని హరి, సీనియర్ నాయకులు ఇంజం కేశవరావు, కాకాని శ్రీనివాసరావు, దేరంగుల శ్రీనివాసరావు, గూడపాటి. శ్రీనివా సరావు మండల వైయస్ఆర్ సీపీ నాయకులు,మండల అధి కారులు పాల్గొన్నారు.






## ట్రాఫిక్ సమస్యను పరిష్కరించిన - ఎస్సై రాజశేఖర్

బాపట్ల మే 26, ప్రజాపాలన ప్రతినిధి: బాపట్ల ఇంజనీరింగ్ కళాశాల వద్ద రోడ్డుపై భారీ వృక్షం పడి వాహనాలన్ని నిలుపుదల కావడంతో సమాచారాన్ని అందుకున్న బాపట్ల రూరల్ ఎస్సై రాజశేఖర్ మరియు సిబ్బంది హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని వాహనాల రాకపోకలకు అడ్డుగా ఉన్న చెట్టును తొలగించి జెసి సమస్యను పరిష్కరించారు.

# తాత్కాలిక హాస్పిటల్స్ జిల్లా వ్యాప్తంగా విస్తరించండి

– డా . యం . సురేష్ బాబు, రాష్ట్ర అధ్యక్షులు, ప్రజా సైన్సు వేదిక







అనంతపురం, మే 26, ప్రజాపాలన ప్రతినిధి: జిల్లా కేంద్రంలో నెలకొల్పిన 300 ఆక్సిజన్ పడకల తాత్కాలిక కోవిడ్ ఆసుపత్రులు మరిన్ని పెంచాల్సిన అవసరం ఉందని ప్రజా సైన్సు వేదిక డిమాండ్ చేస్తున్నది. భౌగోళికంగా దేశంలో అతి పెద్ద జిల్లా గా అనంతపురం ఉందని. కరోనా సెకండ్ వేవ్ మూలంగా ప్రతి రోజు 2000 పాజిటివ్ కేసులు పదుల సంఖ్యలో మరణాలు సంభవిస్తున్నాయని, ఇలాంటి విపత్కర సమయంలో కోవిడ్ ను కంటైన్ చేయడానికి రాయదుర్గం, హిందూపురం, కదిరి మరియు గుంతకల్ ప్రాంత ప్రజలకు స్థానికంగా తాత్కాలిక కోవిడ్ ఆసుపత్రులు నెలకొల్పితే జిల్లా కేంద్రంలో ఉన్న ఆసుపత్రులపై ఒత్తిడి తగ్గుతుందని తెలిపారు. అలాగే సందర్శకుల తాకిడి ఎక్కువ ఉంటున్నదని, జిల్లా సర్వజన ఆసుపత్రిలో గత రాత్రి భారీ వర్షం తో బయట టెంట్లు, పడకలు, మ్యాట్, ఆక్సిజన్ కాన్సెన్ట్రేటర్లు నీటితో నిండి ఉన్నాయి, తాత్కాలిక విద్యుత్ కనెక్షన్ మూలంగా ప్రమాదాలు జరిగే అవకాశం ఉ ఒడడంతో విద్యుత్ కొంత సమయం తొలగించడంతో కోవిడ్ భాదితులకు సెల్ ఫోన్ లైటు వెలుతురులో భోజనాలు చేస్తున్నారు. సందర్శకులు, సహాయకులకు భోజన సదుపాయాలు దాతలు చేస్తే మంచిది అలాగే వారికి కాలకృత్యాలకు మరుగుదొడ్లు లేక ఆసుపత్రి పరిసర ప్రాంతాలల్లో మల మూత్రాలను విసర్జిస్తున్నారు. యుద్ధ ప్రాతిపదికన కరోనా కట్టడి చేయడానికి జిల్లా ఏంత్రాంగం తక్షణవే రాయదుర్గం, హిందూపురం మరియు గుంతకల్ నగరాలలో తాత్కాలిక ఆసుపత్రులను ఏర్పాటు చేయవల్ససిందిగా కోరుచున్నారు. డా యం . విరుపక్షిరెడ్డి, వేద ఇన్ఫ్రా ప్రాజెక్ట్స్ అధినేత వైష్ణవ శ్రీనాథ్, గౌతమ్ బుద్ధ డెవెలప్మెంట్ సొసైటీ కార్యదర్శి బి . నాగేంద్ర ప్రసాద్, వి . నరేష్ కుమార్ యాదవ్ తదితరులు తాత్కాలిక ఆసుపత్రిని సందర్శించారు.

# లాస్ట్ చాన్స్ పేరుతో ప్రచారం

విజయవాడ, మే 26, :తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు సానుభూతి కోసం ప్రయత్నిస్తున్నారు. ఆయన సానుభూతితోనే వచ్చే ఎన్నికల్లో గట్టెక్కాల్సి ఉంటుంది. మరో దారి లేదు. జగన్ పాలనపై ఇప్పటికీ పెద్దగా వ్యతిరేకత కన్పించడం లేదు. తొలిసారి ముఖ్యమంత్రి అయినా జగన్ సమర్థవంతంగానే పాలన సాగిస్తున్నారు. సంక్షేమ పథకాలను నిలిపివేయడం లేదు. కరోనా సమస్య తాత్కాలికమే. దీంతో చంద్రబాబు తనకు చివరిఛాన్స్ అని సానుభూతి కోసం వచ్చే ఎన్నికల్లో ప్రయత్నించాల్సి ఉంది. చంద్రబాబుకు ఇప్పటికే 70 ఏళ్లు దాటిపోయాయి. అయినా ఆయన హుషారుగానే ఉన్నారు. యువనేతలకంటే ఉత్సాహంగా చంద్రబాబు పనిచేస్తున్నారు. జగన్ ప్రభుత్వంపై వ్యతిరేకత తీవ్రంగా ఉంటేనే తనకు విజయం దక్కుతుందని చంద్రబాబుకు తెలియంది కాదు. కానీ రెండేళ్లలో పెద్దగా ప్రజల్లోజగన్ ప్రభుత్వం పట్ల అసంతృప్తి కన్పిచడం లేదు. తన నాయకత్వంపై ప్రజలకు చెప్పాలన్న ఎదురుగా గత ఐదేళ్ల పాలన కన్పిస్తుంది.తన వయసు అయిపోయిందని, ఇదే తనకు చివరి ఛాన్స్ అని చంద్రబాబు వచ్చే ఎన్నికలకు వెళ్లనున్నారు. గత ఎన్నికల్లో ఒక్క ఛాన్స్ అని జగన్ వెళ్లి విజయం సాధించడంతో అదే నినాదాన్ని మార్చి లాస్ట్ ఛాన్స్ అని చంద్రబాబు ఎన్నికలకు వెళతారని తెలుస్తోంది. 2029 తర్వాత తాను రాజకీయ సన్యాసం తీసుకుంటానని కూడా చంద్రబాబు ప్రకటన చేసే అవకాశం లేకపోలేదంటున్నారు. ప్రజల్లో సానుభూతి దీని వల్లనే వస్తుందన్న విశ్వాసంతో చంద్రబాబు ఉన్నారు.అయితే సానుభూతి అన్నది ఇప్పుడు పెద్దగా పనిచేయడం లేదు. రెండు రాష్ట్రాల్లో ఇదే పరిస్థితి. ఎన్టీఆర్ కే సానుభూతి దక్కలేదు. మరి చంద్రబాబు వంటి నేతకు ప్రజలు సానుభూతితో ఆదరిస్తారా? అన్నది ప్రశ్నార్థకమే. ఇప్పుడు చంద్రబాబు ఎదుట లాస్ట్ ఛాన్స్ అనే నినాదం తప్ప మరోటి లేదు. ఆ దిశగానే ఆయన భవిష్యత్ రాజకీయం ఉండబోతుందని తెలుగుదేశం పార్టీ వర్గాలు చెబుతున్నాయి. మరి చంద్రబాబుకు ఈ లాస్ట్ ఛాన్స్ నినాదం పనిచేస్తుందా? లేదా? అన్నది చూడాల్సి ఉంది.

# భారీగా పెరిగిన భూ గర్భ జలాలు

కడప, మే 26, :కడప జిల్లాలో కొన్ని మండలాలు మినహా మిగిలిన చోట్ల భూగర్భ జలాలు బాగున్నాయి. రాజాం నియోజకవర్గం పరిధి సంతకవిటి మండలంలో 1.52 మీటర్ల లోతులోనే లభ్యమవుతున్నాయి. మండువేసవిలోనే ఇలా ఉ ండగా. వర్షాకాలంలో మరింత మీదకు వచ్చే అవకాశం ఉంది. రాజాంలో 1.72 మీటర్లలో, రేగిడిలో 2.31, వంగరలో రెండు, ఎల్ఎన్పేట మండలంలో 1.89, సరుబుజ్జిలిలో 1.84, జలుమూరులో 2.82, హిరమండలంలో 2.34, గార మండలంలో 2.34 మీటర్ల లోతులోనే భూ గర్భజలాలు తొణికిసలాడుతున్నాయి. ఈప్రాంతాల్లో బోర్లు తక్కువలోతులో వేస్తున్నా నీరువడుతోందని స్థానికులు చెబుతున్నారు. దీంతో సాగునీటి కోసం తక్కువ ఖర్చుతోనే వ్యవసాయ బోర్లు, బావులు, ఇంటి అవసరాలకు బోరింగులను వేయించుకుంటున్నారు. 20 నుంచి 30 మీటర్ల లోతుకు వెళ్లగానే కావాల్సినంత నీరు పడుతోంది. భూగర్భ జలాలు పుష్కలంగా ఉ ండడంతో వేసవిలో కూడా సాగునీటి చెరువులు, బావులు జలకళను సంతరించుకున్నాయి. రణస్థలం మండలంలోని పైడిభీమవరం వద్ద అత్యంత ప్రమాదకరంగా 13.91 మీటర్ల లోతులో భూగర్భ జలాలు ఉ ండగా, ఎచ్చెర్లలో కూడా ఇదే పరిస్థితి ఉంది. అలాగే పలాస, కంచిలి, సోంపేటలో కూడా భూగర్భ జలాలు కొంతవరకూ అడుగంటాయి. జిల్లా వ్యాప్తంగా లెక్కిస్తే సరాసరిన 7.88 మీటర్ల లోతులో భూగర్భ జలాలు లభ్యమవుతూ సేఫ్ జోన్లో ప్రస్తుతం కొనసాగుతున్నాయని అధికారులు చెబుతున్నారు. గత ఏడాది సుమారు ఎనిమిది మీటర్లగా ఉండేది.

## జగన్ పాలనలో ఎవరూ సంతోషంగా లేరు: బుద్దా వెంకన్న

అమరావతి: సీఎం జగన్ రెండేళ్ల పాలనలో ఎవరూ సంతోషంగా లేరని టీడీపీ నేత బుద్దా వెంకన్న చెప్పారు. నిరుద్యోగం పెరిగిందని, యువత కలలు పేకమేడల్లా కూలాయని పేర్కొన్నారు. వైసీపీ నేతలు, కార్యకర్తలు మాత్రం పూటకో ఉద్యోగం చేసుకుంటూ.. రెండుతరాలకు సరిపడా సంపాదించుకున్నారని ఆరోపించారు. 4 ఎకరాల్లో ఇల్లు కట్టుకొని జగన్ అందులో కూర్చుంటే.. ప్రజలు సంతోషంగా ఉండరని బుద్దా వెంకన్న పేర్కొన్నారు.

# ఆయుర్వేదం వర్సెస్ అల్లోపతి

యోగా గురు బాబా రాందేవ్ ను హెచ్చరిస్తూ కేంద్రమంత్రి హర్షవర్ధన్ లేఖ రాయడం సంచలనం కలిగిస్తోంది. నిన్నామొన్నటివరకూ బీజేపీకి రాందేవ్ ప్రధాన మద్దతుదారు. గత సంవత్సరం కరోనా విజృభించేంతవరకూ సంబంధాలు సజావుగానే ఉన్నాయి. కానీ కరోనాను అరికడతానంటూ తమ ఆయుర్వేద సంస్థ ద్వారా తయారు చేసిన మందులకు ప్రత్యేక గుర్తింపు కోరడంతోనే రాందేవ్ కు చిక్కులు వచ్చి పడ్డాయి. శాస్త్రీయమైన నిర్ధారణ లేకుండానే తమ మందులు కరోనాను తగ్గిస్తాయంటూ తొలుత ఆయన ప్రచారం మొదలు పెట్టారు. దీనిపై రకరకాల ఫిర్యాదులు, చివరికి న్యాయస్తానంలో కేసుల స్థాయికి వ్యవహారం ముదిరింది. దాంతో రోగం నివారణ అనే ప్రచారాన్ని విరమించుకుని, రోగనిరోధకతకు తమ మందులు ఉపయోగపడతాయంటూ రాందేవ్ మాట మార్చాల్సి వచ్చింది. అయితే ఈ మొత్తం తతంగంలో కేంద్రం తనకు మద్దతుగా నిలవలేదని బాబా అలకబూనారు. అప్పట్నుంచి సంబంధాలు సజావుగా లేవు. తాజాగా ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఫిర్యాదుతో వివాదం పరాకాష్టకు చేరింది. ఫలితమే ఘాటుగా రాందేవ్ కు కేంద్రం నుంచి సంకేతాలు అందాయి. ఒకవేళ అదుపు తప్పితే చట్టపరమైన చర్యలు తప్పవనే సంకేతాలూ లేఖలో అంతర్లీనంగా దాగి ఉన్నాయి.యోగాభ్యాసాల ద్వారా ప్రఖ్యాతి తెచ్చుకున్న రాందేవ్ బాబా తర్వాత కాలంలో ఆయుర్వేదాన్ని తన ఆర్థిక వనరుగా మార్చుకున్నారు. వేల కోట్ల రూపాయల సామ్రాజ్యాన్ని సృష్టించారు. యోగాలో తనకు లక్షల మంది ఫాలోవర్లు ఉండటంతో ప్రచారం సులభతరమైంది. సైద్ధాంతికంగానూ బీజేపీకి చేరువయ్యారు. కేంద్రంలో ఎన్డీఏ అధికారంలోకి వచ్చిన తర్వాత మరింత వేగంగా , సులభంగా తన వ్యాపారం వృద్ధి చెందుతుందని ఆశించారు. అయితే బాబా రాందేవ్ చంచల స్వభావం తెలిసిన కేంద్రం నిరంతరం అప్రమత్తంగా ఉంటోంది. ఆచితూచి వ్యవహరించింది. దాంతో ఆయన ఎత్తుగడలు పారలేదు. ఒక దశలో బీజేపీ పట్ల తీవ్రమైన అసంతృప్తినే బాబా ప్రకటించారు. కానీ కేంద్రం తలచుకుంటే తన వ్యాపార మూలాలకే ఎసరు వస్తుందని గ్రహించి మళ్లీ తర్వాత సర్దుకున్నారు. తాజాగా ఇండియన్ మెడికల్ అసోసియేషన్ రాందేవ్ బాబాపై ధ్వజమెత్తడంతో కేంద్రం మరోసారి ఆయనకు హెచ్చరికలు జారీ చేసింది. అయితే కేంద్రం కూడా రాందేవ్ జోలికి నేరుగా వెళ్లడానికి ఇష్టపడటం లేదు. బాబాకు ఇప్పటికే సుస్థిరమైన వ్యాపార సామ్రాజ్యం , ఆయనను విశ్వసించే కోట్ల మంది ఫాలోవర్లు ఉన్నారు. అందువల్ల పనిగట్టుకుని ఆయనపై చర్యలకు పూనుకోక పోవచ్చు. అయితే తమ కనుసన్నల్లో ఉండేలా చూసుకునేందుకే కేంద్రం ప్రయత్నిస్తుంది.అల్లోపతి వైద్యం అంతా హంబగ్. కరోనా విషయంలో సాధించిందేమీ లేదంటూ బాబా రాందేవ్ చేసిన వ్యాఖ్యలు ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆగ్రహానికి కారణమయ్యాయి. బాబా వ్యాఖ్యలు నిజంగా డాక్టర్ల నైతిక స్థైర్యాన్ని దెబ్బతీసేవని అంగీకరించాల్సిందే. కానీ ప్రజల్లోనూ అదే రకమైన భావనలు నెలకొంటున్నాయి. కరోనాకు రోజుకో రకమైన ట్రీట్ మెంట్ ను చెబుతున్నారు. రెమ్ డెసివర్ సర్వ రోగ నివారిణి అన్నట్లుగా తొలుత అల్లోపతి వైద్యులు ఆచరించారు. ప్రస్తుతం అది పెద్దగా పనికిరాదంటున్నారు. ఈలోపుగానే వేల కోట్ల రూపాయల దోపిడీ, బ్లాక్ మార్కెటింగ్ జరిగిపోయింది. ప్లాస్మా థెరపీలంటూ కొంతకాలం హడావిడి చేశారు. ఇప్పుడు వాటివల్ల పెద్ద ప్రయోజనం లేదంటున్నారు. అలాగే ఆవిరిపట్టడం, స్టెరాయిడ్ల వంటి అన్ని విషయాల్లోనూ పరస్పర వైరుధ్యమైన చికిత్సలను అల్లోపతి ఆచరిస్తోంది. అనుసరిస్తోంది. తాజాగా అల్లోపతి వైద్యంలో తీవ్రత కారణంగానే బ్లాక్ ఫంగస్ వస్తుందనే కొత్త నిర్దారణలు వస్తున్నాయి. అంటే కరోనా చికిత్స విషయంలో అల్లోపతిలో కూడా శాస్త్రీయత లేదనే అర్థం చేసుకోవాలి. బాబా రాందేవ్ విమర్శించారన్న మాట పక్కన పెడితే సామాన్యుల లోనూ అల్లోపతిపై అనుమానాలు తలెత్తుతున్నాయి. బాబా మాటల పట్ల అంతగా బాధ పడిన ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ప్రయివేటు ఆసుపత్రుల దోపిడీపై ఎందుకు స్పందించడం లేదో అర్థం కాదు. పేదలకు నిర్దిష్ట ఛార్జీలు మించకుండా వైద్యం అందించేందుకు ఐఎంఎ తీసుకున్న చర్యలేమిటో తెలియదు. విమర్శలకు బాధ పడేముందు ఆత్మవిమర్శ కూడా అవసరమే.కరోనా సమయంలో నెల్లూరుజిల్లా ఆనందయ్య ఆయుర్వేదానికి విపరీతమైన గిరాకి ఏర్పడింది. ప్రజలు ప్రభుత్వ వైద్యం, ప్రయివేటు దోపిడీని తట్టుకోలేని పరిస్తితుల్లో ఉచితంగా లభించే మందుపై ఆశగా ఎదురు చూడటం తప్పు కాదు. పైపెచ్చు వైద్యంపై విశ్వాసం ప్రజలలో మూడో వంతు రోగాన్ని తగ్గించేస్తుంది. ఇంత వరకూ అల్లోపతిలో ఏమేం మందులు, ఏ పాళ్లలో వాడటం వల్ల రోగం తగ్గుతుందో ఎవరికీ తెలియదు. అదే ఆనందయ్య మందులో ఏమేం వాడతారో ప్రజలందరికీ తెలిసిన మూలికలే. అందువల్ల వాటిపై విశ్వాసం పెంచుకుంటున్నారు. చుట్టూ చీకటిలో కలుగుతున్న చిరునమ్మకం వారికి ప్రాణం పోస్తోంది. మందులోని మహత్తరమైన మూలికలు ఎలా పనిచేస్తున్నాయో నిపుణులే తేల్చాలి. అంత వరకూ పేద ప్రజలకు పెన్నిధిగానే దీనిని భావించాలి. ఇక్కడ కూడా మాబ్ సైకాలజీ, మాస్ హిస్టీరియా ప్రవేశించకుండా తగు జాగ్రత్తలతో ప్రజలకు కనీసం ఈ మందు అయినా అందేలా చూడటం ప్రభుత్వ కర్తవ్యం. వీలైనంత తొందరగా దీనిపై శాస్త్రీయ నిర్ధారణ చేయాలి.

## 'శంకర్ - చరణ్' ప్రాజెక్ట్‌లోకి ఎవరిని తీసుకుంటారో..!





దక్షిణాది అగ్ర దర్శకుడు శంకర్ – మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ కాంబినేషన్ లో ఓ పాన్ ఇండియా మూవీ తెరకెక్కనున్న సంగతి తెలిసిందే. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్ పై దిల్ రాజు – శిరీష్ కలిసి భారీ బడ్జెట్ తో ఈ చిత్రాన్ని నిర్మించనున్నారు. ఇది చరణ్ కెరీర్ లో వస్తున్న 15వ సినిమా. ప్రస్తుతం దీనికి సంబంధించిన పోస్ట్ ప్రొడక్షన్ వర్క్స్ జరుగుతున్నాయి. అయితే 'ఆర్‌సి15' లో చరణ్ సరసన నటించబోయే హీరోయిన్ ఎవరనే దానిపై గత కొన్ని రోజులుగా అనేక వార్తలు వస్తున్నాయి. ఇందులో బాలీవుడ్ బ్యూటీ కియారా అద్వానీ ని హీరోయిన్ గా ఫైనలైజ్ చేసినట్లు టాక్ వచ్చింది. గతంలో 'వినయ విధేయ రామ' సినిమాలో చరణ్ తో రొమాన్స్ చేసిన ఈ బ్యూటీ మరోసారి కనువిందు చేయనుందని అన్నారు. ఈ క్రమంలో బాలీవుడ్ భామ ఆలియా భట్ పేరు కూడా వినిపిస్తోంది. ప్రస్తుతం 'ఆర్.ఆర్.ఆర్' చిత్రంలో చరణ్ సరసన నటిస్తున్న అలియా అయితే బాగుంటుందని అభిమానులు అంటున్నారు. మరి ఈ ఇద్దరిలో ఎవరిని ఓకే చేస్తారో చూడాలి. అయితే శంకర్ సినిమా అంటే హీరో హీరోయిన్లు ఎక్కువ డేట్స్ కేటాయించాల్సి ఉంటుందని టాక్ ఉంది. పాన్ ఇండియా మూవీ కాబట్టి రామ్ చరణ్ దీనికి రెడీగా ఉంటాడు. కానీ స్టార్ హీరోయిన్ ని తీసుకుంటే బల్క్ డేట్స్ దొరకడం కష్టం. అందులోనూ భారీ స్థాయిలో సినిమాలు తీసే శం కర్.. ఎప్పుడు సినిమా స్టార్ట్ చేస్తాడో ఎప్పుడు కంప్లీట్ చేస్తాడో చెప్పలేం అంటుంటారు. చరణ్ కి ఎలాగూ తప్పదు కనుక ఓకే. కానీ స్టార్ హీరోయిన్ ఉంటే షూటింగ్ లేట్ అయితే మాత్రం ఆమె డేట్స్ ఇష్యూ వచ్చే అవకాశం ఉంటుంది. మరి 'చరణ్–శంకర్' సినిమాలో చివరకు ఎవరిని హీరోయిన్ గా తీసుకుంటారో చూడాలి.

## 'టీవి షో' ఎన్టీఆర్ వద్దనుకుంటున్నారా?



రండి గెలుద్దాం... ఎవరు మీలో కోటీశ్వరులు' అంటూ పిలిచాడు యంగ్ టైగర్ ఎన్టీఆర్. గతంలో నాగార్జున చిరంజీవి 'మీలో ఎవరు కోటీశ్వరుడు' అంటూ అలరించారు. ఈసారి ఈ షో జెమినీ టీవీలో 'ఎవరు మీలో కోటీశ్వరుడు' పేరుతో ప్రేక్షకుల ముందుకు వస్తున్నాను అన్నారు. ఇక్కడ 'కల మీది కథ మీది. ఆట నాది కోటి మీది' అంటూ ఊరించారు. అయితే ఆ కలలన్నిటినీ కరోనా దెబ్బ కొట్టేసింది. కొన్ని టెలిఫోన్ రౌండ్స్ కూడా జరిగి ఇంక షో స్టార్ట్ అవుతున్న సమయంలో కేసులు పెరగటంతో షో ప్రారంభం కాకుండా ఆపేసారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో అంతమంది కంటిస్టెంట్స్ ని మానేజ్ చేయటం కష్టమని టీమ్ అభిప్రాయపడింది. అన్ని బాగుంటే ఆగస్టు నుంచి షో స్టార్ట్ అవ్వచ్చు అంటున్నారు. అయితే ఇక్కడే ఓ సమస్య వస్తోందిట. అదీ ఎన్టీఆర్ డేట్స్ అప్పుడు ఎడ్జస్ట్ అయ్యే పరిస్థితి కనపడటం లేదట. ఎందుకంటే ఈ షో కోసం ఎన్టీఆర్ ఇచ్చిన డేట్స్ అన్నీ వేస్ట్ అయ్యాయి. ఈ షో నిమిత్తం ఎన్టీఆర్ కు 10 కోట్లు దాకా ఇస్తున్నారు. అలాగే భారీగా అడ్వాన్స్ ముట్టచెప్పారట. అయితే ఎన్టీఆర్ మళ్లీ ఆగస్టు నుంచి వరస ప్రాజెక్టులతో బిజీ అయ్యిపోతారంటున్నారు. ఆర్ ఆర్ ఆర్ లో ప్యాచ్ వర్క్ ఉండచ్చు. అలాగే కొరటాల శివ సినిమా స్టార్ట్ కావచ్చు. ఆ తర్వాత ప్రశాంత్ నీల్ సినిమా ఉంది. దాంతో షో స్టార్ట్ అయ్యాక తను సినిమా షూటింగ్ లు అంటూ వెళ్లిపోతే ఇబ్బంది అవుతుంది. ఇవన్నీ ఆలోచించి ఎన్టీఆర్.. తన యాంకరింగ్ నెక్ట్స్ టైమ్ చేస్తానని ఈ సారికి వేరే వారితో ముందుకు వెళ్లమని సూచించారని చెప్పుకుంటున్నారు. అయితే ఈ షోకు ఎన్టీఆర్ వల్ల ఓ రేంజిలో క్రేజ్ వచ్చింది. ఇప్పుడు ఎన్టీఆర్ తప్పుకుంటే అభాసుపాలు అవుతుంది. అందుకే సినిమా షూటింగ్ చేస్తున్నా..గ్యాప్ లలో టైమ్ ఇస్తే చాలు అని షో నిర్వాహకులు పట్టుపడుతున్నారట. ఎన్టీఆర్ కూడా పాజిటివ్ గానే స్పందించే అవకాసం ఉంది అంటున్నారు. ఇక ఎన్టీఆర్ తాజా చిత్రం విషయానికి వస్తే..యాక్షన్ కమర్షియల్ ఎంటర్టైనర్గా తెరకెక్కుతోన్న 'ఆర్ఆర్ఆర్'లో రామ్చరణ్ మరో హీరోగా కనిపించనున్నారు. ఈ ప్రతిష్ఠాత్మకమైన ప్రాజెక్ట్కు రాజమౌళి దర్శకత్వం వహిస్తున్నారు. సుమారు రూ.450 కోట్ల బడ్జెట్తో డీవీవీ దానయ్య 'ఆర్ఆర్ఆర్' నిర్మిస్తున్నారు. ఈ సినిమాలో ఎన్టీఆర్కు జంటగా హాలీవుడ్ నటి ఒలీవియా మోరీస్ రామ్చరణ్కు జంటగా బాలీవుడ్ భామ ఆలియాభట్ సందడి చేయనున్నారు. అంతేకాకుండా బాలీవుడ్ హాలీవుడ్కు చెందిన పలువురు నటీనటులు ఈ చిత్రంలో కీలకపాత్రలు పోషిస్తున్నారు.

## 44లో హాటీ చెమటలు పట్టించే యోగా భంగిమ!



యోగా అనగానే తొలిగా గుర్తుకు వచ్చేది మలైకా– శిల్పాశెట్టి లాంటి సీనియర్ భామలు. కానీ ఇప్పుడు ఇలాంటి సీనియర్లకు కూడా చెమటలు పట్టించేసే యోగా భంగిమతో హాట్ టాపిక్ గా మారింది పూజా బాత్రా. ఏజ్ ఒక నంబర్ మాత్రమేనని ప్రూవ్ చేస్తూ 44 ఏజ్ లో పూజా బాత్రా హాట్ ఫోజుతో చెమటలెక్కిస్తోంది. ఈ ఏజ్ లో పూజా అలాంటి కఠిన భంగిమతో సర్ ప్రైజ్ చేయడం నిజంగానే షాకిస్తోంది అంటూ యువతరం వ్యాఖ్యల్ని జోడిస్తోంది. నిత్యం యోగాతో పూజా జీవితం ప్రారంభమవుతుంది. ఆమె తన ఫిట్ నెస్ డైరీల నుండి ఫోటోలన తన ఇన్ స్టాలో షేర్ చేస్తూ హీట్ పెంచుతున్నారు. మంగళవారం పూజా ఇన్ స్టాలో త్రోబాక్ ఫోటోని షేర్ చేయగా అది వైరల్ గా మారింది. దీనిని పదంగుస్తాసన అని అంటారు. కాలి బొటనవేలి బలంపై అలా గాల్లోకి లేచే సాహసం నిజంగా అనుభవంతో చేయాల్సినది. పూజా భర్త .. నటుడు నవాబ్ షా వ్యాఖ్యల విభాగంలో హార్ట్ అండ్ ఫైర్ ఎమోజీలను షేర్ చేశారు. పూజా బాత్రా ఇంతకుముందు టాలీవుడ్ లో పలు విజయవంత మైన చిత్రాల్లో నటించిన సంగతి తెలిసిందే. ఇటీవలే సడెన్ గా సోషల్ మీడియాల్లోకి వచ్చి సంచలనాలకు తెర తీసారు.

## ఎల్లో ఎల్లో రకుల్ ఫెల్లో

రకుల్ ప్రీత్ సింగ్ కెరీర్ ఖతం అయ్యిందని అనుకున్న ప్రతి సారి ఆఫర్లు దక్కించుకుంటూ టాప్ స్టార్ గానే కొనసాగుతూ వస్తోంది. బాలీవుడ్ లో కూడా ప్రస్తుతం ఈ అమ్మడి ప్రాజెక్ట్ లు ఉన్నాయి. తెలుగులో ఈ అమ్మడికి వస్తున్న ఆఫర్లు కూడా చాలానే ఉన్నాయి. స్టార్ హీరోలకు జోడీగా కాకున్నా మీడియం రేంజ్ సినిమాల్లో ఈమె నటించేందుకు సిద్దం అవుతోంది. తమిళంలో కూడా ఈమెకు అడపా దడపా ఆఫర్లు వస్తూనే ఉన్నాయి. ఈ సమయంలోనే ఈ అమ్మడు నెట్టింట హాట్ ఫొటోలతో దుమ్ము దులిపేస్తోంది. నెట్టింట ఈమె షేర్ చేసే ఫొటోలు మరియు వీడియోలు ఎప్పుడూ కూడా వైరల్ అవుతూనే ఉంటాయి. తాజాగా ఈ అమ్మడు షేర్ చేసిన ఈ ఫొటోలు ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతున్నాయి. ఎల్లో ఎల్లో డర్టీ ఫెల్లో అంటారు. కాని రకుల్ ను ఈ కాస్ట్యూమ్స్ లో చూస్తుంటే మాత్రం ఆ మాట నిజం కాదు అని పిస్తుంది. ఎల్లో లో రకుల్ ఎంత అందంగా ఉందో అంటూ కొందరు కామెంట్స్ చేస్తున్నారు. థైస్ బ్యూటీ ఎక్స్ పోజ్ చేయకున్నా క్లీ వేజ్ షో లేకున్నా కూడా రకుల్ ఫిజిక్ తోనే వావ్ అనిపించగల సత్తా ఉన్న హీరోయిన్ అంటున్నారు. ప్రస్తుతం షూటింగ్ లు లేకున్నా కూడా రకుల్ ప్రీత్ సింగ్



రెగ్యులర్ గా ఫొటోలు వీడియోలతో అభిమానులతో టచ్ లో ఉంటోంది.

## మేజర్ థియేట్రికల్ విడుదల వాయిదా

అడివి శేష్ నటిస్తున్న మేజర్ హిందీ– తెలుగు– మలయాళ భాషల్లో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా విడుదలవుతున్న సంగతి తెలిసిందే. ఆర్మీ ఆఫీసర్ సందీప్ ఉన్నికృష్ణన్ స్ఫూర్తిదాయకమైన జీవన ప్రయాణాన్ని మేజర్‌లో ఆవిష్కరిస్తున్నారు. 26/11 ముంబై ఉగ్రవాద దాడుల్లో అతని ధైర్యం త్యాగాన్ని ఉద్విగ్న భరితంగా తెరపై చూపించనున్నారు. మేజర్ జీవితంలోని వివిధ దశలను తెరపై ఆవిష్కరించనున్నారు. సయీ మంజ్రేకర్– శోభితా ధూళిపాళ– ప్రకాష్ రాజ్– రేవతి– మురళి శర్మ ఇందులో ప్రధాన తారాగణం. శశికిరణ్ తిక్క దర్శకత్వం వహిస్తున్నారు. ఈ చిత్రాన్ని సోనీ పిక్చర్స్ ఫిల్మ్స్ ఇండియా.. మహేష్ బాబు జీఎంబీ ఎంటర్ టైన్మెంట్ – ఎ+ఎస్ సినిమాస్ సహకారంతో నిర్మిస్తోంది. శేష్ ఈ చిత్రానికి కథ–కథనం అందించారు. కెరీర్ లో ఉత్తమ దశను ఆస్వాధిస్తున్న అడివి శేష్ ఈ పాన్ ఇండియా ప్రాజెక్ట్ తో బాలీవుడ్ లో ప్రవేశించడం ఆసక్తిని కలిగిస్తోంది. మేజర్ ను జూలై 2 న హిందీ– తెలుగు– మల యాళ భాషల్లో విడుదల చేయాలని మేకర్స్ మొదట్లో ప్లాన్ చేశారు. అయితే సెకండ్ వేవ్ కారణంగా వారు




ఇప్పుడు సినిమాను వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు. మన మంతా కష్ట కాలంలో జీవిస్తున్నాం. మీరు అన్ని భద్రతా ప్రోటోకాల్ లను అనుసరిస్తున్నారని సురక్షి తంగా ఉన్నారని ఆశిస్తున్నాం. వాస్తవానికి జూలై 2న ప్రపంచవ్యాప్త థియేట్రికల్ విడుదలకు షెడ్యూల్ చేయబడిన మేజర్ వాయిదా పడుతున్నట్లు ప్రకటించాలను కుంటున్నాం. పరిస్థితులు సాధారణ స్థితికి వచ్చిన తర్వాత కొత్త థియేట్రి కల్ విడుదల తేదీని ప్రకటిస్తాం అని టీమ్ ప్రకటించింది.

## ఆక్సిజన్ సాయం.. ఆ మూడు జిల్లాలపై చిరు ప్రత్యేక ఫోకస్

కరోనా క్రైసిస్ కాలంలో మెగాస్టార్ చిరంజీవి సేవాకార్యక్రమాల్ని విస్తరించిన సంగతి తెలిసిందే. చిరంజీవి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా బ్లడ్ బ్యాంకుల తరహాలోనే ఇప్పుడు అన్ని జిల్లాలోనూ ఆక్సిజన్ బ్యాంకుల్ని ఏర్పాటు చేశారు. తన అభిమాన సంఘాల అధ్యక్షులే ఈ బ్యాంకుల్ని ఆయా జిల్లాల్లో నిర్వహిస్తున్నారు. అత్యవసరంలో ఉన్న కరోనా రోగుల్ని తక్షణం ఆదుకునేందుకు ఆస్పత్రులతో ఆక్సిజన్ సరఫరా దారులతో సంబంధాల్ని కొనసాగిస్తూ ఆదుకునే ప్రయత్నమిది. దీనికోసం హైదరాబాద్ బ్లడ్ బ్యాంక్ నుంచి తొలి విడత ఆక్సిజన్ సిలిండర్లు.. కాన్ సన్ ట్రేటర్లను మెగాస్టార్ పంపించారు. మెగా



పవర్ స్టార్ రామ్ చరణ్ తేజ్ ఈ ఆక్సిజన్ బ్యాంకుల పనుల్ని స్వయంగా పర్యవేక్షిస్తున్నారు. ఇప్పటికే కొన్ని జిల్లాల్లో వీటి ఏర్పాటుకు ముమ్మర ఏర్పాట్లు జరుగుతున్నాయి. నేడు గుంటూరు –శ్రీకాకుళం–విశాఖపట్నం–విజయనగరం జిల్లాలకు ఆక్సిజన్ సిలిండర్లు అందుబాటులోకి రానున్నాయి. గుంటూరులో కరోనా తీవ్రత దృష్ట్యా ప్రత్యేకంగా దృష్టి సారించనున్నారు. ప్రస్తుతం ఆక్సిజన్ కొరత తీవ్రంగా ఉందని అందువల్ల తాము చైనా నుంచి కొన్ని ఆక్సిజన్ సిలిండర్లు కాన్ సన్ ట్రేటర్లను ఆర్డర్ చేశామని చిరు ఇంతకుముందు వెల్లడించారు. తెలుగు రాష్ట్రాలు సహా కర్నాటకలోనూ అభిమానులు ఆక్సిజన్ సేవల్ని చేస్తున్నారు.

ఈ మహత్తర కార్యక్రమంలో మెగా అభిమానులు కూడ విరాళాలు అందించనున్నా రు. ప్రస్తుత కొరత సమయంలో ఆక్సిజన్ సద్వినియోగం కావాలని వృధా కాకుండా జాగ్రత్త పడేందుకు మానిటరింగ్ వ్యవస్థ ఉంటుందని చిరు తెలిపారు. ఆక్సిజన్ సిలిండర్ల ఏర్పాటుతో పాటు రీఫిల్లింగ్ పైనా దృష్టి సారిస్తామని వెల్లడించారు. ఈ కష్ట కాలంలో చిరు సాయానికి తెలుగు రాష్ట్రాల ప్రజలు ధన్యవాదాలు చెబుతున్నారు.


**పూలే - అంబేడ్కర్ రాజ్యాధికార సమితి (PARS)**

అంబేడ్కర్ రాజనీతి మూవ్‌మెంట్ (ARM)

(A Unit of JAC Regn. No. 1047 of 2016)

Central Office: # 6-2-29/3/12, 3rd Floor, Doublat Plaza, Lakdi-Ka-Pool, Hyderabad - 500 004

https://ambedkarrajaneethi.com E-mail : ambedkarrajaneethimovement@gmail.com

**ఆత్మ గౌరవ పరిరక్షణే మన లక్ష్యం - రండి కదలిరండి**

బహుజన మిత్రులారా !

జై భీమ్

భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 74 సంవత్సరాలు అయినప్పటికీ 85% బహుజనుల సమస్యలు సమస్యలుగానే ఉంటున్నాయి.

అత్యధిక జనాభా కలిగి ఉన్న బహుజనులు కూడా, బహుజన సమస్యలను మెమోరాండం ద్వారానే ప్రభుత్వాలను అడుక్కుంటునారు. సమస్యలు అర్థం కాని అల్పసంఖ్యాక ఆధిపత్యకులాలు ఈ దేశాన్ని ఏలుతున్నారు. మన దేశాభివృద్ధి జరగాలంటే సమస్యలకు పరిష్కారం తెలిసిన బహుజనులు, పూలే పోరాట పటిమతో బాబాసాహెబ్ డా॥ అంబేడ్కర్‌గారు రాజ్యాంగం ద్వారా కల్పించిన హక్కులతో ఒకరి సమస్యను ఒకరు సమర్థించు కుంటూ చేయి చేయి కలిపి ముందుకు సాధిద్దాం. బహుజన కులాల మధ్య అంతరాలను తొలిగించి సఖ్యత్వాలను పెంపొందిస్తూ బహుజనుల ఆత్మ గౌరవాన్ని కాపాడుకొందాం.

సమ సమాజ స్థాపనకు ఈ సామాజిక ఉద్యమంలో లక్షలాది మంది మెంబర్స్‌గా చేరడం వల్ల మన సమస్యలను మనమే పరిష్కరించుకోవడమే కాకుండా బహుజన రాజ్యాధికారం వైపు నడిపించగలము.

**సమసమాజ స్థాపనకు పూలే అంబేడ్కర్ రాజ్యాధికార సమితి (PARS) ఆశయాల పట్ల అవగాహన కల్పించడానికి రండి కదలి రండి.**

1. బహుజన సమస్యలను సంవత్సరాల తరబడి పరిష్కారం కాకుండా పేద వాడిని ఇంకా పేదవాడుగా.... గుడిసెలను ఇంకా పూరిగుడిసెలుగా... మురికి వాడలను ఇంకా మురికి కుపాలుగా చేస్తూ.. అల్ప సంఖ్యాక ఆధిపత్య కులాలు పరిపాలిస్తున్నారు. అందువల్ల దేశాభివృద్ధి కావాలంటే సమస్యలను పరిష్కరించే సత్తా ఉన్న అత్యధిక జనాభా కలిగిన **బీసీలను ముఖ్యమంత్రిగా ఎన్నుకోవాలనేది ప్రతిపాదన.**
2. మహిళలను అబలలుగా ఈ సమాజం చిత్రీకరిస్తుంది. కాబట్టి అబల కాదు సబల అని నిరూపించడానికి అన్ని రంగాల్లో **మహిళలకు 50% రిజర్వేషన్లు కల్పించాలని ప్రతిపాదిస్తుంది.**
3. ఏ కులం సమస్యలు ఆ కులం వారికే తెలుస్తాయి. కానీ 40 లక్షల జనాభా ఉన్న కులాలు ఇంకా అసెంబ్లీ మెట్లు ఎక్కలేదు. **కాబట్టి 5 లక్షల జనాభా ఉన్న ప్రతి కులం నుండి నాయకులను అసెంబ్లీకి ఎమ్మెల్యేలుగా పంపాలని ప్రతిపాదన.**
4. రిజర్వేషన్ల వల్ల రాష్ట్రం నాశనం అవుతుందని కొంతమంది అల్ప సంఖ్యాకులయిన పాలక కులాల వారు బాధపడుతున్నారు. అందువల్ల భారత రత్న బాబా సాహెబ్ డా॥ బి.ఆర్. అంబేడ్కర్ గారు భారత రాజ్యాంగ పీఠికలో ప్రతిపాదించిన సమానత్వ సిద్ధాంతం ప్రకారం రిజర్వేషన్లను జనాభా ప్రాతిపదికన అన్ని రంగాల్లో అవకాశాలు కల్పిస్తూ **మీరెంతో మీకంత (మీ జనాభా ఎంతో మీకంత రిజర్వేషన్) అని ప్రతిపాదిస్తుంది.**

**ఈ ప్రతిపాదలను అంగీకరించే ప్రతి ఒక్కరూ వారి వారి కుటుంబ సభ్యులతో సహా www.ambedkarrajaneethi.com వెబ్సైట్ ద్వారా పూలే అంబేడ్కర్ రాజ్యాధికార సమితి (PARS) లో సభ్యులుగా చేరి సమాజంలోని అందరికి అవగాహన కల్పించి, బహుజన ఆత్మగౌరవాన్ని పరిరక్షించుకునేందుకు రండి.. కదలి రండి...**

**కమిటీల నిర్మాణం**

రెండు తెలుగు రాష్ట్రాలలో రాష్ట్ర, జోనల్, పార్లమెంట్, అసెంబ్లీ, మండల స్థాయిలలో కమిటీల నిర్మాణం జరుగుతుంది.

ఈ కమిటీలలో కనీసం 21 మంది లేదా అంతకంటే ఎక్కువమంది సభ్యులుగా ఉంటారు.

అ కమిటీలలో కనీసం ఏడు కులాలనుండి లేదా అంతకంటే ఎక్కువ కులాల నుండి ప్రాతినిధ్యం కలిగివుంటుంది

బహుజన రాజ్యాధికారం తోనే - దేశాభివృద్ధి సాధ్యం.

ఇటువంటి విలువైన అంశాలు ఇంకా ఏవైనా ఉంటే మా దృష్టికి తీసుకురండి.

పూలే-అంబేడ్కర్ రాజ్యాధికార సమితిలో భాగస్వాములుగా చేరేందుకు బహుజనులందరికీ ఆహ్వానం

జై భీమ్, జై పూలే, జై భారత్


Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printing at :SEHASAI PRINTERS, D. 3-88, CHANRA TEATRE, GOSALA MAIN ROAD PENAMALURU MANDAL, DIST KRISHNA , ANDHRAPRADESH.,Published at H.No. 5+-61-3,Rajendra Nagar,Seetham peta, Visakha patnam-16,Andhrapradesh,India. Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com